విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151
నిరంతర వార్తా ప్రవాహం
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Save Farmers
JANASAMUDRAM.COM

సంపుటి: 02 సంచిక : 356 బుధవారం, మార్చి 20, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల : 2

హైదరాబాద్‌లో ఐటీ దాడులు

హైదరాబాద్: నగరంలో మంగళవారం ఉదయం ఐటీ సోదాల కలకలం రేగింది. ప్రముఖ ఫుడ్ ఫ్రాంచైజీ చట్నీస్ హోటల్స్‌లో ఐటీ సోదాలు జరుగుతున్నాయి. హోటల్స్‌తో పాటు వాటి యజమాని ఇండ్లలోనూ ఐటీ బృందం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న మేఘనా ఫుడ్స్ ఈటరీస్‌లోనూ ఐటీ సోదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. హైదరాబాద్‌తో పాటు బెంగళూరులోనూఈ ఫ్రాంచైజీలు ఉన్నాయి. ఈ ఐటీ సోదాలకు సంబంధించిన అదనపు సమాచారం అందాల్సి ఉంది.

తెలంగాణ గవర్నర్‌గా రేపు సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ నియామకమైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం జార?ండ్ గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్.. తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ అదనపు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రికి రాధాకృష్ణన్ హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ బుధవారం ఉదయం 11:15 గంటలకు రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేయనున్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధాకృష్ణన్‌తో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కాగా తమిళిసై గవర్నర్ పదవికి రాజీనామా చేయడంతో ఆ బాధ్యతలను రాధాకృష్ణన్‌కు అప్పగించినట్లు రాష్ట్రపతి భవన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. తెలంగాణ గవర్నర్ తమిళిసై రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. పూర్తి స్థాయి గవర్నర్లను నియమించే వరకు తెలంగాణ, పుదుచ్చేరి బాధ్యతలను నిర్వర్తించాలని రాధాకృష్ణన్‌ను కోరుతూ రాష్ట్రపతి భవన్ ఓ లేఖ విడుదల చేసింది.

రాజకీయ ప్రయోజనాలు తప్ప రైతు ప్రయోజనాలు పట్టవు

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు

కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలు తప్ప రైతు ప్రయోజనాలు పట్టవని.. ఇకనైనా వారు మేల్కొని అన్నదాతకు అండగా నిలబడాలని బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ట్వీట్ చేశారు. ఎకరాకు రూ.10వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన అన్నదాతను అతలాకుతలం చేసిందని... పంటలు చేతికి రానున్న సమయంలో కురిసిన వడగళ్ల వాన రైతులకు కన్నీరు మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరి, మొక్కజొన్న, జొన్న పంటలతోపాటు బొప్పాయి, మామిడి సహా ఇతర ఉద్యాన పంటలు దెబ్బతినడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. గతంలో అకాలవర్షాలతో రైతులు నష్టపోతే, బీఆర్ఎస్ హయాంలో నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ స్వయంగా వెళ్లి రైతులను పరామర్శించి భరోసా కల్పించారని... అక్కడికక్కడే ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం ప్రకటించి అమలు చేశారన్నారు. ఇప్పుడు రెండు, మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ, ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని విమర్శించారు. జరిగిన పంట నష్టాన్ని తక్షణమే అంచనా వేయాలని... ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ రెండో జాబితా రెడీ!

లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ కసరత్తు పూర్తి.. కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో ఆమోదం

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి రెండో విడత జాబితా ప్రకటనపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు పూర్తి చేసింది. నేతల జనాదరణను పరిగణనలోకి తీసుకుని పేర్లు ఫైనల్ చేసినట్లు సమాచారం. అయితే దీనిపై ఎలాంటి ప్రకటనా వెలువడక పోవడంతో.. ఎన్ని స్థానాలకు అభ్యర్థులు ఖరారయ్యారు, ఎవరెవరికి టికెట్లు లభించాయన్న దానిపై ఆశావహుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. ఎనిమిది చోట్ల అభ్యర్థులు ఫైనల్ అయ్యారని ఏఐసీసీ వర్గాలు చెబుతుండగా, ఆరు స్థానాలు పరిశీలించినా, ఐదుగురు అభ్యర్థుల ఎంపిక మాత్రమే పూర్తయిందనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది.

సీఈసీ ఆమోద ముద్ర

ఢిల్లీలో మంగళవారం సాయంత్రం సీఈసీ సమావేశం జరిగింది. తెలంగాణ సహా వివిధ రాష్ట్రాలకు సంబంధించి పలువురు అభ్యర్థులకు ఆమోదముద్ర వేసింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత సోనియాగాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, మంత్రి ఉత్తమ్ సహా కమిటీ ఇతర సభ్యులు ఈ భేటీలో పాల్గొన్నారు. తెలంగాణకు సంబంధించి చర్చ జరిగినప్పుడు టీపీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఆదివారం ముంబైలో జరిగిన రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో ఖరారు చేసిన జాబితాపై చర్చించారు.

13 మందిని ప్రకటించాలనుకున్నా..

తొలి జాబితాలో జహీరాబాద్, మహబూబాబాద్, నల్లగొండ, మహబూబ్‌నగర్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మిగిలిన 13 స్థానాలకు అభ్యర్థుల ఖరారుపై పార్టీ పెద్ద ఎత్తున కసరత్తు జరిపింది. ఏఐసీసీ వర్గాల సమాచారం ప్రకారం..13 మంది అభ్యర్థుల పేర్లను సీఈసీలో చర్చించి ఒకేసారి ప్రకటించాలని భావించారు. అయితే ఐదు లోక్‌సభ స్థానాలకు ఎక్కువమంది ఆశావహులు ఉండడంతో వాటిపై పీటముడి పడింది. దీంతో అవి మినహా మిగిలిన 8 స్థానాలపై చర్చించి ఆమోద ముద్ర వేశారు.

చేవెళ్ల నుంచి రంజిత్‌రెడ్డి, మల్కాజ్‌గిరి నుంచి సునీతా మహేందర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ నుంచి మల్లు రవి, పెద్దపల్లి నుంచి గడ్డం వంశీ, నిజామాబాద్ నుంచి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఆదిలాబాద్ నుంచి డాక్టర్ సుమలత, కరీంనగర్ నుంచి ప్రవీణ్‌రెడ్డి, వరంగల్ నుంచి పసునూరి దయాకర్‌ల పేర్లు పరిగణనలోకి తీసుకుని గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఖమ్మం, సికింద్రాబాద్, భువనగిరి, హైదరాబాద్, మెదక్ స్థానాలపై ఈ నెల 21న మరోసారి జరుగనున్న సీఈసీ భేటీలో చర్చించే అవకాశం ఉందని ఏఐసీసీ వర్గాలు చెపుతున్నాయి.

ఆరు స్థానాలపైనే చర్చ: గాంధీభవన్ వర్గాలు

గాంధీభవన్ వర్గాల సమాచారం ప్రకారం.. సీఈసీ భేటీలో ఆరు స్థానాలపైనే చర్చ జరిగింది. అయితే ఐదు స్థానాలకు మాత్రమే అభ్యర్థులను ఖరారు చేశారు. పెద్దపల్లి నుంచి గడ్డం వంశీ, చేవెళ్ల నుంచి రంజిత్‌రెడ్డి, మల్కాజ్‌గిరి నుంచి సునీతా మహేందర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ నుంచి మల్లు రవి, ఆదిలాబాద్ నుంచి డా.సుమలతల అభ్యర్థిత్వాలకు సీఈసీ ఆమోదం తెలిపింది.

మాజీ మంత్రి మల్లారెడ్డికి మరోసారి షాక్ ఇచ్చిన ఐటీ

మేనేజ్ మెంట్ కోటా సీట్లను ఎక్కువ మొత్తానికి అమ్ముకుంటున్నారని ఆరోపణలు

సీట్లను ఎంతకు అమ్ముకున్నారనే దానిపై ఆరా తీస్తున్న ఐటీ

రికార్డులను స్వాధీనం చేసుకున్న అధికారులు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డిపై ఐటీ శాఖ మరోసారి పంజా విసిరింది. మల్లారెడ్డి కాలేజీల్లో మేనేజ్ మెంట్ కోటా సీట్లను ఎక్కువ ఫీజుకు యాజమాన్యం అమ్ముకుంటోందనే ఆరోపణలు రావడంతో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో 40 మంది విద్యార్థులను డిటైన్ చేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. లాభాపేక్ష కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లెక్కల్ని రికార్డుల్లో సక్రమంగా చూపించడం లేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మేనేజ్ మెంట్ కోటా సీట్లను ఎంతకు అమ్ముకున్నారనే దానిపై ఐటీ అధికారులు ప్రధానంగా ఆరా తీస్తున్నారు. ఏ విద్యార్థి ఎంత ఫీజు కట్టాడనే దానిపై ఫోకస్ పెట్టారు. కాలేజీ రికార్డులను స్వాధీనం చేసుకున్న ఐటీ అధికారులు... వాటిని తమ కార్యాలయానికి తీసుకెళ్లారు. ఇప్పటికే కాలేజీ మేనేజ్ మెంట్, సిబ్బందిని ఐటీ అధికారులు ప్రశ్నించారు. బంధువుల పేర్లతో ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్టు ఇప్పటికే గుర్తించినట్టు సమాచారం.

సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ఏపీసీసీ జనరల్ సెక్రటరీ

అమరావతి: ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైఎస్సార్‌సీపీలోకి చేరికలు ఊపందుకున్నాయి. రోజురోజుకీ పార్టీలో చేరేవారి సంఖ్య పెరుగుతోంది. ఈ క్రమంలో మంగళవారం ఏపీసీసీ జనరల్ సెక్రటరీ మద్దిరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, ఏపీసీసీ సెక్రటరీ రావూరు లక్ష్మీనారాయణ శాస్త్రి వైఎస్సార్‌సీపీలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. కాగా మద్దిరెడ్డి కాంగ్రెస్ పార్టీ బాపట్ల పార్లమెంట్ ఇంఛార్జిగా పనిచేశారు. లక్ష్మీనారాయణ శాస్త్రి గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా షేక్, ఆయన కుమార్తె షేక్ నూరి ఫాతిమా (వైఎస్సార్‌సీపీ గుంటూరు ఈస్ట్ కోఆర్డినేటర్) పాల్గొన్నారు. సీఎం జగన్ సమక్షంలో నెల్లూరుకు చెందిన మలిరెడ్డి కోటారెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో పార్టీ కండువాను కప్పి మలిరెడ్డిని వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు సీఎం జగన్. నెల్లూరు రూరల్, అర్బన్‌తో పాటు జిల్లాలోని అనేక నియోజకవర్గాల్లో కోటారెడ్డికి కీలక పట్టున్ననేతగా గుర్తింపు ఉంది. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు



ఎన్నికలకు ముందు టీడీపీ అధినేత చంద్రబాబుకు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు మంజూరు చేసిన బెయిల్ ను రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్ విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. హోలీ సెలవుల తర్వాత పిటిషన్ పై విచారణ జరుపుతామని జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ లతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఏప్రిల్ 16కి తదుపరి విచారణను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. అధికారులను, దర్యాప్తు సంస్థను చంద్రబాబు కుటుంబ సభ్యులు బెదిరిస్తున్నారని ఏపీ సీఐడీ తన పిటిషన్ లో పేర్కొంది. రెడ్ డైరీలో అధికారుల పేర్లు నమోదు చేస్తున్నామంటూ బెదిరిస్తున్నారని తెలిపింది. ఎన్నికలకు ముందు పిటిషన్ పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేయడం చంద్రబాబుకు ఊరటగానే చెప్పుకోవచ్చు. ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆయన స్వేచ్ఛగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించుకునే అవకాశం కలుగుతుంది.

ముందస్తుగా ఈ-సువిధ అప్లికేషన్ నందు దరఖాస్తు తప్పనిసరిగా. లేదంటే కఠిన చర్యలు

కమీషనర్ అభిషేక్ మొహంతి"

కరీంనగర్ జిల్లా ఇంఛార్జి కరీంనగర్ టౌన్ మర్చి 19:..(జనసముద్రం న్యూస్) లోకసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున ప్రజలు, రాజకీయ పార్టీలు పాటించవలసిన ఎన్నికల నియమావళి నిబంధనలు. ఎన్నికల సంబంధిత సభలు, సమావేశాల నిర్వహించుకొనుటకు ముందస్తుగా ఈ-సువిధ అప్లికేషన్ నందు దరఖాస్తు చేసుకోని తప్పనిసరిగా అనుమతి పొందవలెను. ఎటువంటి సభలలోలేదా సమావేశములలోనైనా వ్యక్తిగత దూషణలు చేసుకోరాదు. ఏదైనా రాజకీయ పార్టీలకు సంబందించిన వ్యక్తులు సభలను నిర్వహించే సమయములో ఇతర పార్టీలకు చెందిన వ్యక్తులు పాల్గొనరాదు,గొడవలు సృష్టించరాదు. అనుమతిలేని సభలు, సమావేశాలు , ర్యాలీ లు నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును.డీజే సౌండ్ సిస్టమ్ ను ఎవరు వినియోగించరాదు.కాదని వినియోగించిన వారిపై మరియు ఆర్గనైజర్ , ప్రొవైడర్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును. లౌడ్ స్పీకర్ వినియోగం కొరకు ముందస్తుగా సంబందిత అధికారుల వద్ద అనుమతి పొందవలేను. ఉదయం 06.00 గం.లకు ముందు, రాత్రి 10.గం. ల తరువాత అనుమతి పొందిన లౌడ్ స్పీకర్ కూడా వినియోగించరాదు. దేవాలయాలు, మసీదులు , చర్చ్ లేదా మరియు ఇతర ప్రార్థన స్థలాలను ఎన్నికల ప్రచారనిమిత్తం వినియోగించరాదు. ఎన్నికల ప్రచార నిమిత్తం వాడే వాహనాలు యొక్క అనుమతి పత్రంను సదరు వాహనమునకు తప్పనిసరిగా బయటకు కనిపించే విధంగా అతికించవలెను.సోషల్ మీడియా నందు ఎటువంటి రెచ్చ గొట్టే వ్యాఖ్యలు , వ్యక్తిగతంగా కించపరిచే పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును, చట్ట వ్యతిరేక పనులు చేస్తూ , శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పైన చట్ట రీత్యా కఠిన మైన చర్యలు తీసుకొనబడును. ఓటర్లను ప్రలోభ పెట్టే వాగ్దానాలు చేయకూడదు. అక్రమ మద్యం రవాణా , డబ్బు పంపిణీ , ఉచితంగా వస్తువుల పంపిణీ నిషేధం , ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడును.ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘ విద్రోహ శక్తులుగా గుర్తించబడిన వ్యక్తులను వినియోగించి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేసే చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడును. లోక్ సభ ఎన్నికల దృష్ట్యా వెలువడిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నియమావళి) నిస్పక్షపాతంగ , పారదర్శకంగా , ఎంతో పకడ్బందీగా అమలు చేయుటకు అవసరమైన అన్ని చర్యలు పోలీస్ శాఖ తరుపున తీసుకుంటామని , ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా, ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు అధికారులందరికీ అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ కోరారు.

కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా విస్తృతంగా వాహన తనిఖీలు

కరీంనగర్ ఇంఛార్జి

కరీంనగర్ టౌన్ మార్చి 19:(జనసముద్రం న్యూస్)లోకసభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల జాబితా వెలువడినందున ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం , ఇతర వస్తువులు రవాణా చేసే చర్యలు అడ్డుకట్ట వేసేందుకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఆదేశాల మేరకు కమీషనరేట్ వ్యాప్తంగా కరీంనగర్ వన్ టౌన్ , టూ టౌన్ , త్రీ టౌన్ పరిధిల్లోని బస్ స్టాండ్ ఏరియా, నాఖా చౌరస్తా , గీతాభవన్ తో పాటుగా పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టారు. వాహన తనిఖీలతోపాటుగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు సైతం నిర్వహించారు. ఎన్నికల నియమావళి ముగిసే వరకు వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల నియమావళి పాటించాలని , ఉల్లంఘించి పట్టుబడిన వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని తెలిపారు.

లంచం"అడుగుతున్నార ఈ నంబర్లకు సమాచారం ఇవ్వండి

కరీంనగర్ జిల్లా ఇంఛార్జి కరీంనగర్ టౌన్ మార్చి19:..(జన సముద్రం న్యూస్) కరీంనగర్ పట్టణ పరిసర ప్రాంతాల వాసులకు "డి.ఎస్.పి" రమణమూర్తి కీలక ప్రకటన చేశారు. లంచం అడిగితే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు 9154388954, 08782243693 నంబర్లను సంప్రదించాలని అన్నారు. 1064 టోల్ ఫ్రీ నంబర్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు...

మహిళల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

కాంగ్రెస్ పార్టీలో చేరిన

కొండాపూర్ డివిజన్ బిఆర్ఎస్ మహిళ నాయకురాలు

శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ మార్చ్ 19 జనసముద్రం న్యూస్కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ బాబా ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్,టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,జాయింట్ సెక్రటరీ ఎం.తిరుపతి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వి.వీరేందర్ గౌడ్,ఉపాధ్యక్షులు పి.దినేష్ రాజ్, నాయకులు మనెపల్లి సాంబశివరావు,పల్లపు సురేందర్,వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి,ప్రభాకర్,గోపాల్,నర్సింహ రాజు,కిరణ్,జగదీశ్,గోపాల్ నాయక మహిళలు అస్మా,రిజ్వాన, షేనాసా,సమీరా,సలమ,ఆశ బేగం,ఆసరా,తస్లీమ్,మీనా,సారా పాల్గొన్నారు.

నేలమార్రి గ్రామంలో నీటి సమస్య లేకుండా చేయడమే ప్రధాన లక్ష్యం

మునగాల మండల

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి

మునగాల: జనసముద్రం న్యూస్ మార్చి 19 మండల పరిధిలోని నేలమార్రి గ్రామంలో నీటి సమస్యను గుర్తించి త్రాగు నీరు కోసం నీటిపారుదల %ఽ% పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు మరియు కోదాడ నియోజకవర్గ ఎం ఎల్ ఏ ఉత్తమ్ పద్మావతి రెడ్డి నేలమార్రి ఎస్సీ కాలనీకి గ్రామాలకు రెండు లక్షలు రూపాయలు మంజూరు చేయటం జరిగింది ఈరోజు నేలమర్రి ఎస్సీ కాలనీ లో బోరు పైప్ లైన్ కి మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ పైప్ లైన్ బోరు వేయించి మిట్ట గూడెం నేలమారి గ్రామాలకు ప్రజల 10 సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించటం జరిగింది అని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నలబోలు సతీష్ రెడ్డి మాజీ సర్పంచ్ బిక్షం రెడ్డి ఇంద్రారెడ్డి వీరారెడ్డి సుందరయ్య హరిసు వెంకన్న మణికంఠ రాములు జకరయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు

పేద కుటుంబాలను అదు కుంటున్న లయన్స్ క్లబ్ మిత్ర

మిత్ర సభ్యుల పుట్టిన రోజు లు

పెళ్లి రోజు లు సందర్భంగా

పేద కుటుంబాలకు నెలకు సరిపడే సరుకులు అందజేసిన

లయన్స్ మిత్ర సభ్యులు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చిబీ19 లయన్స్ క్లబ్ మిత్ర బీద కుటుంబంనకు నిత్యావసరం సరుకులు అందజేత లయన్స్ క్లబ్ అఫ్ దేవరకొండ మిత్ర మెంబర్ లయన్ వనం ప్రభాకర్ 47వ పుట్టినరోజు సందర్భంగా ఒక బీద కుటుంబంనకు బియ్యం, నిత్యావసరం సరుకులు అందజేసినారు. అధ్యక్షులు లయన్ అంకం చంద్రమౌళి, కార్యదర్శి లయన్ కూరెళ్ల కృష్ణాచారి మాట్లాడుతూ మా లయన్ మిత్ర సభ్యులు లయన్ యొక్క ఆశయాలు పూర్తి చేయుటకు అన్ని సమయాలలో గుర్తుంచుకొని సహకరిస్తున్నారు, అందులో భాగంగా ఈ రోజు లయన్ ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమము చేపట్టడం ఆనందం కలిగించింది అన్నారు. లయన్ ప్రభాకర్ మాట్లాడుతూ నాకు ఆర్థికముగా సహాయం చేసే అవకాశం ఇచ్చిన లయన్స్ మిత్ర కార్యవర్గంనకు ధన్యవాదములు తెలిపారు. లయన్ మిత్రులు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలీనారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి లయన్ మాకం మహేష్, లయన్ చేపూరి బిష్మాచారీ, లయన్ శ్రీనివాస్ చారీ, లయన్ రాంసింగ్,తదితరులు పాలుగోన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం పెద్దపలుగు తండా గ్రామానికి చెందిన బానోత్ బిచ్య విద్యుత్ షాక్ తో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి అంబటి తరుణ్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా 7000/-రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

విశ్వబ్రాహ్మణ సంఘానికి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలి

పలువురు మంత్రులకు

వినతిపత్రం అందించిన ఆ సంఘ నాయకులు

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి మార్చి 19:- ఇటీవల ప్రభుత్వం 16 కుల సంఘాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘ కార్పొరేషన్ కు పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ, తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రి.నెంబర్ 329/2021 రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హన్మాండ్లు చారి ఆధ్వర్యంలో మంగళవారం సంఘ నాయకులు హైదరాబాదులో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు వినతి పత్రం అందించడం జరిగినది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వడ్ల హన్మాండ్లు మాట్లాడుతూ... 2009 సంవత్సరంలోనే విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కార్పొరేషన్ కు జి.ఓ ఇవ్వడం జరిగిందని, కానీ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయకపోవటం వలన విశ్వబ్రాహ్మణులకు ఎలాంటి లాభం చేకూరలేదని, నేడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ కు పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేసి విశ్వబ్రాహ్మణులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. తెలంగాణలో సుమారు 30 లక్షల మంది విశ్వబ్రాహ్మణులు ఉన్నారని అందులో సగం మంది చేతివృత్తి మీద ఆధారపడి జీవిస్తున్నారని, నేడు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో చేతి వృత్తులు చేసేవారికి సరైన జీవనోపాధి దొరక్క పూట గడవడం కూడా కష్టంగా మారిందని అలాంటి చేతివృత్తుల వారికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి పూర్ణ చారి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అంబారుపేట భార్గవి, మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ రమాదేవి, ఖమ్మం జిల్లా పురోహితులు,జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెకంటి సైదాచారి, జిల్లా మహిళ అధ్యక్షురాలు అబ్బరపుడి నాగమణి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ భారతి, జ్యోతి,ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి, జిల్లా ఉపాధ్యక్షులు పంతంగి శ్రీనివాసచారి, బోనకల్ మండల అధ్యక్షులు రావుట్ల వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ విషజ్ఞ చారి, బొనకల్ మండల నాయకులు బంగారు అప్పలాచారి, చిట్టినోజు సతీష్ చారి, రావుట్ల లక్ష్మణాచారి, చింతకాని మండల అధ్యక్షులు గంటల వెంకటాచారి ,కార్యదర్శి తోగోటి కోటా చారి, చింతకాని అధ్యక్షుడు గంటల అంజా చారి, ముత్యాల కృష్ణమాచారి, పాల్గొన్నారు.

హుజరాబాద్ లో 10వ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

జనసముద్రం న్యూస్:(మార్చి 19) హుజురాబాద్. పదవ తరగతి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాస్తూ మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును పరిశీలించారు. ఎంతమంది పరీక్ష రాస్తున్నారు. ఎందరు హాజరయ్యారు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని పరీక్షల చీఫ్ సూపరిండెంట్ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎండాకాలం నేపథ్యంలో పరీక్ష రాసిన తర్వాత విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అధికారులకు సూచించారు.విద్యార్థులకు నీరసం నుంచి ఉపశమనం కలుగుతుందని, బలం చేకూరుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రంలో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని,టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు.అలాగే సీసీ కెమెరాల పనితీరును కలెక్టర్ పరిశీలించారు.పరీక్ష జరిగే సమయంలో అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, తహసిల్దార్ విజయ్ కుమార్,పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్ శోభారాణి, డిఓ సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్

సింగరేణి సిఎండి నీ కలిసిన అభ్యర్థులు

ఎక్స్టర్నల్ పోస్టుల్లో ఫౌండ్రిమేన్/మౌల్డర్ ట్రైనీ అభ్యర్థులకు అన్యాయం

సింగరేణిలో వెలువడిన ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ లో ఫౌండ్రిమేన్ /మౌల్డర్ ట్రైని అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఫౌండ్రిమేన్/మౌల్డర్ టెక్నికల్ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ITI(foundryman/moulder) చేసిన వారికి సింగరేణిలో ఒక్క పోస్టు కూడా కేటాయించలేదని ఇలాంటి నోటిఫికేషన్ ఎప్పుడు సింగరేణిలో చూడలేదన్నారు. ఈసారి నోటిఫికేషన్ కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న ఫౌండ్రిమెన్/మౌల్డర్ అభ్యర్థులకు ప్రభుత్వం చాలా అన్యాయం చేసిందని వాపోతున్నారు, గత ప్రభుత్వంలో ఉద్యోగ అవకాశాలు సరిగా లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఉద్యోగాల అవకాశాలు మెరుగవుతుందని అనుకున్న తాము నోటిఫికేషన్ చూసి నిరాశ చెందాల్సి వస్తుందన్నారు, సింగరేణి అధికారులు ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని ఫౌండ్రిమాన్ /మౌల్డర్ ట్రైనీ అభ్యర్థులకు కూడా పోస్టులు కేటాయించి న్యాయం చేయాలంటున్నారు. ఈ మేరకు సింగరేణి సీ%ఽ%ఎండి అయిన శ్రీ .బలరాం నాయక్ గారిని మర్యాదకు పూర్వకంగా కలిసి ITI Foundryman/moulder trainee పోస్టులకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని అభ్యర్థులు వినతిపత్రం అందించారు.

కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పిస్తున్న సిపిఎం పార్టీ నాయకులు

మునగాల జన సముద్రం న్యూస్ మార్చి 19 మునగాల:తెలంగాణ సాయిధ రైతంగా పోరాట%శీ% లో భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల ఎట్టి చాకిరి విముక్తి కోసం దున్నేవానికి భూమి కావాలని సాగిన మహోత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న ధైర్యశాలి వీరనారి మని లికామ్రేడ్ మల్లు స్వరాజ్యం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదల మెట్ల వెంకటేశ్వరరావు పార్టీ మండల కార్యదర్శి చంద్రయ్యఅన్నారు. మంగళవారం మునగాల మండల కేంద్రంలో సుందరయ్య భవనంలో జూలకంటి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సభలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదర మెట్ల వెంకటేశ్వరరావు పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య మాట్లాడుతూ ఆనాడు సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా నాయకత్వన భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల ఎట్టి చాకిరి విముక్తి కోసం,జమీందారు జాగిర్దారుల రజకార్ల రాక్షస తత్వానికి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం బంధుకులు చేతబట్టి భూస్వాములను నైజాం రాక్షస రజాకాలను తరిమికొట్టినట్టి వీరవనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవర%శీ% వెంకటరెడ్డి, పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, జూలకంటి విజయలక్ష్మి, షేక్ సైదా, దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి, జ్యోతి, వెంకటాద్రి, కృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగరాజు, వినోద్, ఇంకా తదితరులు పాల్గొన్నారు

ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికళ ఆధ్వర్యంలో పలు గ్రామాలలో పోషక పక్వాడా కార్యక్రమం

జన సముద్రం న్యూస్ నాంపల్లి మార్చి 19 పోషణ పక్షంలో భాగంగా సుంకిశాల గ్రామంలో పోషణ పక్షోత్సవాలు నిర్వహించడం జరిగింది తల్లులకు పోషకాహారం ఐ వై సి ఎఫ్ పద్ధతులు చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి ప్లాస్టిక్ నిషేధం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం మరుగుదొడ్లు ఉపయోగించడం మొదలగు అంశాలపై అవగాహన కల్పించాము ప్రాంతీయ వంటలు ఉపయోగాల గురించి చెప్పడం జరిగింది ప్రీస్కూల్ ప్రాముఖ్యత అలాగే ఆట పాట కథ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది బయటి ఆటలు లోపలి ఆటల వలన సూక్ష్మ కండరాల స్థూల కండరాల అభివృద్ధి చెందడం మరియు మేధోశక్తి పెరగడం ఇవన్నీ అంగన్వాడి స్కూల్ లోనే సాధ్యమవుతాయని వివరించారు ప్రైవేటు స్కూలుకు దీటుగా నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యను బోధించడం మరియు పౌష్టికహారం అందించడం తల్లులకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడం బిడ్డ యొక్క పోషణ స్థితిని అంచనా వేయడం లోప పోషణకు గురైన పిల్లల తల్లులకు సరియైన పోషణ పద్ధతులు వివరించడం ఆరోగ్య సలహాలు సూచనలు ఇవన్నీ కేవలం అంగన్వాడీలోనే సాధ్యం కావున గ్రామంలోని ప్రతి ఒక్కరు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమాన్ని బండ తిమ్మాపురం పాటిమీదిగూడెం రాజ్య తండా మురికి తండా రత్య తండా గ్రామాలలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికళ గారు మరియు అంగన్వాడి టీచర్లు ఎడమ సుమతమ్మ సునీత భాగ్యమ్మ నాగమణి భారతి సరస్వతి ఆయమ్మలు పూలమ్మ ధనమ్మ గ్రామ పెద్దలు తల్లులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

కోర్రెముల గ్రామంలో వీధి కుక్కల దాడిలో గొర్రెల మృతి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా(మార్చి.19) జనసముద్రం న్యూస్ మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలం కోర్రెముల గ్రామ పంచాయతి పరిధిలో మెట్టు రమేష్ మొగుళ్ళ ఐలయ్య గొర్ల కాపరి దొడ్డిలో రాత్రి వీధి కుక్కల దాడిలో 15 గొర్రెలు చనిపోయాయి.15 కొన ఊపిరితో ఉండగా వాటిని హైదరాబాద్ పంపించడం జరిగిందని ఈ సందర్భంగా గొర్రెల యజమాని రమేష్ మాట్లాడుతూ మా గ్రామంలో వీధి కుక్కలు అనేకం ఉన్నాయి.కానీ వాటిని పట్టించుకునే నాధుడు లేదు పెంచిన కుక్కలైతే ఎవరి గృహాల్లో వాళ్ళు కట్టేసు కుంటారు.కానీ వీధి కుక్కలు ఎవరి బాధ్యత ఈరోజు నా మందలో పడి 15 గొర్రెలను చంపేశాయని దాదాపుగా నాకు రెండు లక్షల రూపాయలు నష్టం జరిగింది.కుక్కలను చంపేస్తే నేరమని ఎని మల్స్ డిపార్ట్మెంట్ వాళ్లు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.మాపైన కేసులు పెడతారు.మా గోడు ఎవరికి చెప్పుకోవాలి.మా నష్టాన్ని ఎవరు భర్తీ చేయగలరు అని ఈ సందర్భంగా మీడియా ద్వారా తెలియజేస్తున్నాను.దయచేసి కుక్కల బారి నుండి మా గొర్రెలను కాపాడాలని గతంలో కూడా చిన్నచిన్న లేగ దూడలు దుడ్డేలను కూడా కుక్కలు పీక్కతిన్నాయని ఇలాంటి సంఘటన ఎన్నో ఉన్నాయని గతంలో గ్రామపంచాయతీ పాలకులకు ఎన్నోసార్లు విన్న వించిన వారు ఇప్పుడేమీ అధికారుల ఆధీనంలో గ్రామపంచాయతీలు నడుస్తున్నాయని ఎవరు పట్టించుకుంటారు స్థితి గతులను సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్ ఉప సర్పంచ్ కందుల రాజు ఒగ్గు కళాకారుడు నరసింహ గొర్రెల కాపరులు తదితరులు పాల్గొని గొర్రెల కాపర్లకు సానుభూతి తెలియజేసినారు.

పోషణా పక్వడా కార్యక్రమ అవగాహన సదస్సు

డిండి మండలంలోని ఐ సి డి ఎస్ అద్వార్యంలో పోషణా పక్షం అవగహన మార్చ్ 9నుండి. 23వరకు జరిగే అవగహన కార్యక్రమం

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:19తవకళాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం లో పోషణా పక్షం కార్యక్రమం నిర్వహించడం జెరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా దేవరకొండ ఐ సి డి ఎస్, సి డి పి ఓ అనురాధ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిమాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పోషక విలువలను ఆహారంలో అలవాట్లుగా చేసుకోవాలని, అంగన్వాడీ కేంద్రంలో తల్లులు గర్భిణీలు బాలింతలు ప్రభుత్వం నుండి వచ్చే పాలు, గుడ్లు, బాలామృతం సద్వినియోగం చేసుకోవాలని, చిన్నారులకు అందించే పోస్టిక ఆహరం పొందాలి అని,గర్భిణి,బాలింతలు చిరుధాన్యాలు తీసుకోవడం వలన తల్లి బిడ్డ పౌష్టికంగా వృద్ధీ చెందుతారని గర్భం దాల్చిన మహిళా ప్రసవం వరకు గోల్డెన్ డేస్ గా పరిగణించి ఆకూ కూరలు, పాలు, గుడ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలని సమావేశం సందర్భంగా అవగహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా సీడీపీఓ జె అనురాధ, ఆసీడీపీఓ ఎండీ ఖతీజా బేగం,సూపర్వైజర్ రమణ మరియు తవకళాపూర్ అంగన్వాడీ కేంద్ర టీచర్లు ,మిద్దె విమల , బయ్యరామావెంకట్ ,ఆయాలు చంద్రమ్మ, సైదమ్మ మరియుకందుకూరు సెక్టార్ అంగన్వాడీ టీచర్లు మరియు తవకళాపూర్ గ్రామా బాలింతలు ,గర్భినులు ,తల్లులు పాల్గొనడం జరిగింది

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ కౌన్సిలర్ జహంగీర్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.19)జనసముద్రం న్యూస్ మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో 13వ వార్డులో 9లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,స్థానిక వార్డు కౌన్సిలర్ జహంగీర్.ఈ సంధర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా 13వ వార్డులో ఉన్న ప్రధాన సమస్య డ్రైనేజీ నీరు రోడ్డుపైకి ప్రవహించడంతో వార్డు ప్రజలకు,అదేవిధంగా ఎక్కువగా వర్షం కురవడంతో ప్రక్కనే ఉన్న ఇండ్లలోకి కలవడం వల్ల ప్రజలకి చాలా ఇబ్బందులు ఎదురవ్వడంతో 9 లక్షల నిధులతో డ్రైనేజీ పైప్లైన్ గతంలో శంకుస్థాపన చేయడం, పైప్లైన్ పనులు పూర్తి కావొస్తున్నా సంధర్భంగా మరొకసారి పనులను పర్యవేక్షించి చిన్న చిన్న ఉన్నచో మరమ్మతులు చేసి గుంతలు ఏర్పడిన దగ్గర మట్టి వెపించి మరమ్మతులు చేయాలని అధికారులను,కాంట్రాక్టర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ 18 వ వార్డు కౌన్సిలర్ కుతాడి రవీందర్,మాజీ ఉప సర్పంచ్ యాదగిరి యాదవ్,నాయకుడు సిరాజ్,వర్క్ ఇన్స్పెక్టర్ సన్నీ ,రాకేష్ , కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు...

మాదారం ఎస్ఐగా అనూష

జన సముద్రం బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి దాసరి శ్రీనివాస్ మార్చ్ 19, మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని మాదారం పోలీస్ స్టేషన్ లో మంగళవారం రోజున ఎస్సైగా గొల్లపల్లి అనూష బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ అధికారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరికి ఏ సమస్య వచ్చినా డయల్ 100 కుకాల్ చేయాలని పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని అసాఘిక కార్యకలాపాలపై నిఘా ఉంటుందని పేకాట ,గాంజా, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్ట వ్యతిరేకం అన్నారు . ఎన్నికలు ఉన్నందున అధికారులకు ప్రజలు సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా తోడ్పాటున అందించాలన్నారు.

మండల అధికార యంత్రాంగం సమావేశం

జన సముద్రం బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి దాసరి శ్రీనివాస్, మార్చ్ 19, మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజున మండల స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, సెక్టర్ ఆఫీసర్లు ,బిఎల్వోలు, బూత్ లెవెల్ ఆఫీసర్లు , గ్రామ కార్యదర్శులకు పోలింగ్ కేంద్రాల నిర్వహణపై ఎంపీడీవో పరికిపండ్ల శ్రీనివాస్, సిఐ కుమారస్వామి, ఎమ్మార్వో ఇమ్రాన్ ఖాన్ లు అధికారులకు పలు సూచనలు చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఎక్కడెక్కడ ఉన్నాయి. ఓటర్లకు ఏమైనా సమస్యలు వస్తే ఎలా పరిష్కరించాలి ,పోలింగ్ కేంద్రం వద్ద గొడవలు జరిగే అవకాశాలు ఉన్నా గ్రామాలు ఎన్ని, 85 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటి దగ్గరికి వెళ్లి ఓటు ఎలా తీసుకోవాలో , పోలింగ్ బూత్లలో నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని,బూత్ లెవెల్ ఆఫీసర్ల సహాయం తీసుకోవాలని అధికారులు అందరూ సహాయ సహకారాలు అందిపుచ్చుకుంటూ ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేయాలని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, ఎంపీఓ సత్యనారాయణ, పంచాయతీ సెక్రటరీలు, బిఎల్వోలు, ఎస్సైలు జగదీష్, అనూష పాల్గొన్నారు.

కలెక్టర్ల సుడిగాలి పర్యటన

జన సముద్రం బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి దాసరి శ్రీనివాస్ మార్చ్ 19, మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో కలెక్టర్ల సుడిగాలి పర్యటన మంగళవారం రోజున జరిగింది. జిల్లా కలెక్టర్ భాగవత్ సంతోష్ కుమార్ రేపల్లెవాడ లోని పోలీస్ చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు.అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు తగు సూచనలు చేస్తూ ప్రతి వాహనం క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎలక్షన్ కోడ్ ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబ్బందికి చెక్పోస్ట్ వద్ద తాగునీటి సౌకర్యం ,టెంట్లు అందుబాటులో ఉండాలని వారన్నారు.అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) మంచిర్యాల, రాహుల్ బోయపల్లి గ్రామపంచాయతీ ని సందర్శించడం జరిగింది. బోయపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న గ్రంధాలయం కి వెళ్లి అక్కడ విద్యార్థులను ప్రోత్సహిస్తూ మాట్లాడుతూ ప్రభుత్వం తరుపున మీకు సహాయ సౌకర్యాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శ్రీనివాస్ , ఎమ్మార్వో ఇమ్రాన్ ఖాన్ , డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, ఆర్ ఐ అంజన్ కుమార్, పంచాయతీ సెక్రటరీ రమేష్ , మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

భువనగిరి బిజెపి పట్టణ నూతన కమిటీ నియామకం

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ బిజెపి అధ్యక్షులు రత్నపురం బలరాం పట్టణ నూతన కమిటీని నియమించారు.పట్టణ ఉపాధ్యక్షులుగా ఎంగిలి లక్ష్మణ్,ఊదరి సతీష్,ప్రధాన కార్యదర్శిగా రత్నపురం శ్రీశైలం,వల్లంశెట్టి నగేష్ నియామకమయ్యారు.నూతనంగా నియామకమైన వారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రత్నపురం బలరాం కోరారు.వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.

పండితాపురంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర కళ్యాణ మహోత్సవము

కామేపల్లి మండలం జనసముద్రం మార్చి 19: ఈరోజు నుండి 22వ తారీకు వరకు పండితాపురంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమం మరియు జాతర కార్యక్రమం సందర్భంగా ఈరోజు దేవాలయం ను తోరణాలంకరణ చేసి, స్వామి వారికి విశేష అలంకరణ చేసి ఉదయం 8 గంటలకు స్వామివారిని జయ జయ ద్వానాల మధ్య వేద పండితుల మంత్రోచ్ఛారణల తో పెండ్లి కుమారు ని చేయు కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రాం రెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడెపూడి విఠల్ రావు కు కొమ్మనేపల్లి కొండాయిగూడెం పండితాపురం భక్త బృందం ఘన స్వాగతం పలికారు. వీరికి వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనం పలికారు. కాకతీయుల కాలం నాటి అతి పురాతనమైన ఈ దేవాలయంకు ఎంతో విశిష్టత ఉన్నదని, ఈ దేవాలయాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నదని, దీన్ని ప్రభుత్వ దృష్టి లో పెడతామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగే జాతర కార్యక్రమాన్ని రాం రెడ్డి గోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఇక్కడ ఈ నాలుగు రోజులపాటు గ్రామీణ క్రీడలైన ఎడ్ల పందాలు, కబడ్డీ పోటీలు, లాంటివి పెద్ద ఎత్తున జరిగేవని అలాంటి కార్యక్రమాలను తిరిగి చేపట్టే విధంగా కృషి చేస్తామని పలికారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మయ్య,మేకల మల్లికార్జునరావు, బానోత్ నరసింహా నాయక్,, మేకపోతుల మహేష్ ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, చాకలి రాములు నాగండ్ల జగ్గయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాడిబండ్ల ప్రసాద్,దొడ్ల వేణు, తోటకూరి భద్రయ్య, అంబడిపూడి వెంకటయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్, బండి లక్ష్మీనర్సు, బండి ఎల్లయ్యబండి వీరబాబు, తురక బిక్షం, డేరంగుల తిరపయ్య బొమ్మగా నిపిచ్చయ్య కొమ్మినేని శ్రీనివాసరావు, మొగిలి శ్రీను బానోత్ వీరనాగులు బత్తుల వీరబాబు జలగం శ్రీను తొండల ముత్తయ్య, జన్నారపు లింగయ్య, చల్ల మల్లయ్య, చల్ల వెంకన్న, బొగ్గారపు రామచంద్రయ్య, గుంటుపల్లి వెంకట్రావు, తిరుమల కొండ బాబు, బద్దల శేఖర్, పల్లె ఉపేందర్, అంబడిపూడి రంగయ్య, బానోత్ నాగేంద్రబాబు, దొడ్డ శ్రీను మరియు కొమినేపల్లి కొండాయిగూడెం పండితాపురం భక్తజనం బృందం, భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు

అనుమానాస్పద లావాదేవీలను గుర్తించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 19అనుమానాస్పద లావాదేవీలను బ్యాంకర్లు గుర్తించాలన్నారు, ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్మంగళవారం నాడు, కలెక్టర్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాస్థాయిలో బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాభై వేల నుంచి పది లక్షల మధ్య డబ్బుల లావాదేవీలు జరిగితే కచ్చితంగా రసీదు ఉండాలని పేర్కొన్నారు. 10,లక్షల పైన లావాదేవీలు ఉంటే ఆదాయ పన్ను శాఖ పరిధిలోకి వెళ్తుందని చెప్పారు. జిల్లాలో ఏటీఎంల్లో డబ్బులు నింపేందుకు వచ్చే సెక్యూరిటీ వ్యాన్ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. ఏజెన్సీలు పెద్ద మొత్తంలో డబ్బులు తరలించాలంటే తెలంగాణ సీఈఓ నుంచి అనుమతి తప్పనిసరిగా పొందాలని అన్నారు. లాకర్స్ లో గోల్డ్ ను పర్యవేక్షించి, క్యాష్ జెనరేట్ చేయడానికి క్యూఆర్ కోడ్ ను ఉపయోగించాలని, వెహికిల్ నంబర్ లను తనిఖీ చేయాలని వివరించారు. అలాగే ప్రతి రోజూ క్యాష్ డిపాజిట్ వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. అంతకుముందు కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో డిప్యూటీ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో లతో జిల్లా ఎన్నికల అధికారి, అద్వైత్ కుమార్ సింగ్ పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్, ఎన్నికల విధులలో వివిధ ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ల ప్రాముఖ్యత తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్ రాము, తో శిక్షణ తరగతులు నిర్వహించారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, ఎల్డీఎం ఆర్. సత్యనారాయణ మూర్తి , బ్యాంకర్లు, ఎలక్షన్ సూపరిండెంట్ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులకు కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి

-జాతీయ జర్నలిస్టు సంఘాల డిమాండ్

-కోల్ కతాలో ముగిసిన ఐఎఫ్ డబ్ల్యూజే సమావేశాలు

INDIAN FEDERATION OF WORKING JOURNALISTS

జన సముద్రం న్యూస్ మార్చ్ 19: దేశవ్యాప్తంగా పాత్రికేయులకు, పాత్రికేయేతర సిబ్బందికి మెరుగైన వేతనాల కోసం కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని పలు జాతీయ జర్నలిస్టు సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. నూతన వేజ్ బోర్డులో ప్రింట్ మీడియా జర్నలిస్టుతో పాటు ఎలక్ట్రానిక్, వెబ్, సోషల్ మీడియా జర్నలిస్టులను చేర్చాలని డిమాండ్ చేశాయి. సోమవారం కోల్ కతాలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) రెండు రోజుల జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు ముగింపు సందర్భంగా ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే), పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్స్ ఫెడరేషన్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్ యూజే) తదితర సంఘాలతో కూడిన నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఆర్గనైజేషన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు చెందిన దాదాపు రెండు వందల మంది ప్రతినిధులు పాల్గొన్నారు. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.1955 నాటి వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని సవరించి, ప్రింట్ మీడియాతో పాటు ఎలక్ట్రానిక్, వెబ్, సోషల్ మీడియాలను చట్టం పరిధిలోకి తీసుకురావాలని సమావేశం కోరింది. పార్ట్ టైం రిపోర్టర్లు, గ్రామీణ విలేకరులకు వేజ్ బోర్డు అమలు చేయాలని, జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సమావేశం డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో మీడియా సంస్థలు జర్నలిస్టులను చట్టవిరుద్ధంగా, అక్రమంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నాయని ఆరోపిస్తూ,ఈ అక్రమ తొలగింపులను సమావేశం తీవ్రంగా ఖండించింది. అక్రమ తొలగింపు చర్యలపై న్యాయ పోరాటం చేయడానికి జాతీయస్థాయి లీగల్ కౌన్సిల్ ను ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది. దేశవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల అక్రమ తొలగింపు కేసులు, వేజ్ బోర్డు కేసులను లీగల్ కౌన్సిల్ కు అప్పగించాలని తీర్మానించారు. ప్రెస్ కౌన్సిల్ స్థానంలో జాతీయ స్థాయిలో మీడియా కౌన్సిల్ ఏర్పాటు చేయాలని, మీడియా కౌన్సిల్ కు అధికారాలను కల్పించి వివిధ జాతీయ స్థాయి జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలని సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అదేవిధంగా జాతీయ స్థాయిలో జర్నలిస్టులకు పెన్షన్ విధానం తీసుకురావాలని, వివిధ రాష్ట్రాలలో జర్నలిస్టు సంక్షమ నిధిని ఏర్పాటు చేయాలని సమావేశం కోరింది. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలలో జర్నలిస్టుల సమస్యలపై ఆయా రాష్ట్రాల ప్రతినిధులు నివేదికలు సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, గ్రామీణ జర్నలిస్టుల స్థితి గతులు, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు తదితర సమస్యలపై ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడుతాడి బాపురావు నివేదించారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ దులియా, ఎన్ యూజే అధ్యక్షుడు అశోక్ మాలిక్, సెక్రటరీ జనరల్ శర్మ పీటీఐ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఇందుకాంత్ దీక్షిత్, ప్రధాన కార్యదర్శి బలరాం సింగ్ దహియా, ఐఎఫ్ డబ్ల్యూజే ఉపాధ్యక్షులు విశ్వదేవ్ రావు, మోహన్ కుమార్, సంతోష్ చతుర్వేది, అతుల్ పాల్, విజయ్ పాల్(త్రిపుర), సంతోష్ మధుకర్(బీహార్) తదితరులు పాల్గొన్నారు. సమావేశాల అనంతరం జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు కోల్ కతాలోని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా(పీటీఐ) కార్యాలయాన్ని సందర్శించారు.

మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో యువత పోరాడాలి

మల్లు స్వరాజ్యం లేకపోవడం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

సిపిఎం దేవరకొండ మండల నల్లా వెంకటయ్య

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చిబీ19తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం మృతి సిపిఎం, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం దేవరకొండ మండల కార్యదర్శి నల్లా వెంకటయ్య పేర్కొన్నారు. మంగళవారం ద్వితీయ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు ర్పించారు. అనంతరం జరిగిన సభలో నల్లా వెంకటయ్య మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం కమ్యూనిస్టు సిద్ధాంతాలను దృఢంగా నమ్మి 16 ఏళ్ళ వయస్సులో ఉద్యమంలోకి వచ్చారన్నారు. తెలంగాణలో భూమి, భుక్తి, వెట్టిచాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో ఆమె పాల్గొన్నారన్నారు. తర్వాత కాలంలో గెరిల్లా పోరాటంలో మహిళలను చేర్చుకోవటం, వారికి శిక్షణ ఇవ్వటంలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. రాష్ట్రంలో సారా వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారన్నారు. 2 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సమస్యలపై వాణి వినిపించారన్నారు. శాసనసభలో సైతం ఆమె అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వాలు గడగడలాడేవన్నారు. నైజాం నవాబు పాలనలో అరాచకాలు, రజాకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాన్ని మల్లు స్వరాజ్యం ముందుండి నడిపించారన్నారు. వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం తుఫాకీ పట్టి నైజాం సంస్థానానికి వ్యతిరేకంగా రజాకారులకు సింహస్వప్నంగ నిలబడ్డారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రజా ఉద్యమాల నిర్వహణలో ముఖ్యంగా మహిళలకు స్వరాజ్యం జీవితం ఆదర్శనీయమని తెలిపారు.నాటి డిమాండ్లే నేటికీ అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. భూమికోసం, ఇంటి కోసం సంవత్సరాల తరబడి కమ్యూనిస్టులు పోరాటం చేస్తున్న ప్రభుత్వాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటంలోని కమ్యూనిస్టులు పదిలక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఆ పోరాటంలో స్వరాజ్యం గారితో పాటు అనేకమంది నాయకులు నాయకత్వం వహించారని, అందులో వారు ఒకరని చెప్పారు. అందుకే ఆమె పోరాట స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా ప్రజా ఉద్యమాలపై నిర్బంధం తోపాటు నాయకులను హత్యలు చేసినప్పుడు ఆ ప్రాంతాల్లో పార్టీని కాపాడటంలో ముందు ఉన్నారని తెలిపారు. నాటి దొరలు, భూస్వాములు, నైజాం రజాకార్ల పాలిట స్వరాజ్యం సింహ స్వప్నమన్నారు. 1945-48 సంవత్సరాల్లో సాయుధ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించి నైజాం సర్కారును గడగడలాడించారని పేర్కొన్నారు. జిల్లా పోరాట చరిత్రలోనే శాశ్వతంగా నిలిచిపోయే యోధురాలు అని తెలిపారు. సమాజ మార్పు కోసం చివరి క్షణం వరకు అలుపెరగని పోరాటం చేసిన వీరవనిత అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బిజిలి లింగయ్య,బుడిగ వెంకటేష్, ఎండి అక్బర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చ్ 19పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంటిసేరి హై స్కూల్, మరియు చైతన్య టెక్ స్కూల్ లో పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఎస్పీ పర్యవేక్షంచారు.పరీక్షలను పురస్కరించుకొని పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలేటర్లు దృష్టి పెట్టాలని, సెక్షన్ 144 అమలు లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులు ఉండకుండా జాగ్రత్త పడాలని అలాగే అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించడం చేయరాదని, ముఖ్యం పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాలను నో సెల్ ఫోన్ జోన్ గా పరిగణలోనికి తీసుకుపోవడంతో పాటు పరీక్షా కేంద్రం పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని, ముఖ్యంగా సిసి కెమెరాల పనితీరుపై సంబందిత పరీక్షా కేంద్రం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేశించాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ తెలిపారు.

వీధి కుక్క దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో వీధికుక్క బీభత్సవం సృష్టించింది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో ఆడుకుంటున్న ఓ బాలుడిపై దాడి చేసింది.దీంతో బాలుడికి తీవ్రంగా గాయాలయ్యాయి .బాలుడిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు.మరో ఇద్దరు చిన్నారులను కూడా గాయపరిచినట్లు గ్రామస్తులు తెలిపారు.

భువనగిరి శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో భక్తుల సందడి

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ పరిధిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి భక్తుల సందడి నెలకొంది.అమ్మవారి దర్శనానికి భారీ క్యూ లైన్ లో భక్తులు వేచి ఉండి దర్శనం చేసుకున్నారు. హైదరాబాద్ తో పాటు వివిధ జిల్లాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.భక్తుల రద్దీకి అనుగుణంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటీ చైర్మెన్ తోటకూరి వెంకటేష్ యాదవ్ అన్నారు.

పెట్రోల్ బంకులో ఉద్యోగ అవకాశాలు

జన సముద్రం మంచిర్యాల ప్రతినిధి, దాసరి శ్రీనివాస్,మార్చి 19,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించె పెట్రోల్ పంపు లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని సీపీ శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మంచిర్యాల పట్టణ కేంద్రం లో ఉన్న పట్టణ పోలీస్ స్టేషన్ పక్కన గల బంకులో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసిఎల్) కంపెనీ పెట్రోల్ పంపు నందు పెట్రోల్ ఫిల్లింగ్ -15, ఎయిర్ ఫిల్లింగ్ -02, స్కావేంజర్స్ -01 రు పనిచేయుట సిబ్బంది కావలెను. ఆసక్తి గలవారు మంచిర్యాల జిల్లా వారు దరఖాస్తులు చేసుకోవచ్చని, ఇట్టి దరఖాస్తులను మంచిర్యాల పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న నూతన పెట్రోల్ పంపు లో అప్పగించాలని ఏదైనా సమాచారం కొరకు ఆర్మడ్ రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ o91 96522 25673 నెంబర్ కు సంప్రదించగలరని తెలిపారు. ఉద్యోగం, అర్హతల వివరాలుఈ విధంగా ఉన్నాయి.పెట్రోల్, డీజిల్ నిమిత్తం వచ్చే వాహనాలలో ఫిల్లింగ్ చేయుటకు 15 మంది పురుషులు, మహిళలు కావలెను. విద్యా అర్హత ఇంటర్మీడియట్,35 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలి. 8 గంటల డ్యూటీ, (3 షిఫ్ట్ లు), జీతం 10,000 వేలు ఇవ్వడం జరుగుతుందని,పెట్రోల్ పంపుకు వచ్చిన వాహనాలలో అవసరం అయినా వారికీ ఎయిర్ నింపుటకు.. ఇద్దరు కావాలని, వారి విద్యా అర్హత 10 వ తరగతి ,35 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని జీతం 7,000 వేలు ఉంటుందని పెట్రోల్ పంపులో పని చేయుటకు ఒక్కరు (01) స్కావేంజర్ కావాలని.35 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలి. జీతం 7,000 ,ఇట్టి ఉద్యోగాలకోసం దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది 22-03-2024. ఇట్టి ఉద్యోగంలో పనిచేసిన అనుభవం గల వారికీ, స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందని, కావున ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సిపి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్లో 30 లక్షల మందికి పైగా జనాభా ఉన్న బ్రాహ్మణ సమాజానికి

2 mla స్వీట్లు 1 mp సీటు ప్రధాన పార్టీలు కేటాయించాలి

బ్రాహ్మణ సంఘం డిమాండ్

జనసముద్రం మార్చి 19 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆంధ్రప్రదేశ్లో జరగనున్న జనరల్ ఎన్నికలలో 30 లక్షల మందికి పైగా జనాభా ఉన్న బ్రాహ్మణ సమాజానికి ప్రధాన రాజకీయ పార్టీలు ముఖ్యంగా వైయస్సార్ పార్టీ తెలుగుదేశం పార్టీ ఈ విషయంలో ముందుకు వచ్చి బ్రాహ్మణులకు 2 ఎమ్మెల్యే సీట్లు 1 ఎంపీ సీటు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ తెలిపారు.ఏపీలో నువ్వా నేనా అన్నట్టు పోటీ అత్యంత క్లిష్ట పరిస్థితులలో ఉన్న ఈ సమయంలో ప్రధాన పార్టీలు బ్రాహ్మణులను విస్మరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.ఎన్నికలలో ఎవరు గెలిచినా కేవలం వందలు లేక 1000 , 1500, మెజార్టీతోనే గెలిచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్న ఈ తరుణంలో జిల్లా కేంద్రాలు, కార్పొరేషన్ సెంటర్లు, మున్సిపాలిటీలు, ప్రధాన పట్టణాలలో35 సీట్లలో గెలుపు ఓటములను ప్రభావితం చేసే సంఖ్యలో బ్రాహ్మణ ఓటర్లు ఉన్నారు. ఈ విషయం గుర్తించి బ్రాహ్మణులకు 2 ఎమ్మెల్యే సీట్లు 1 ఎంపీ సీటు కేటాయించిన వారికి బ్రాహ్మణులు తమ మద్దతు ఇస్తారని, సీట్లు కేటాయించని పార్టీ కి 35 స్థానాలలో ఓటమి తప్పదని బ్రాహ్మణ ప్రముఖులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దామరచర్ల మండలం.మార్చి 19.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల పరిధిలోని లావూరి భూక్యతండ గ్రామానికి చెందిన భూక్య నాగు తన స్నేహితుడు దావీదుతో కలిసి బైక్ పై వెళుతుండగా మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామం వద్ద గుర్తు తెలియని వాహనం డీ కొట్టడంతో భూక్యనాగు అక్కడికక్కడే మృతి చెందారు,నాగు మృతి చెందడంతో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి,పలు రాజకీయపార్టీ నాయకులు వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఘటనపై మృతుడి బావ సైదులు ఫిర్యాదుతో ఎస్సై నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేను సైతం ఆర్ఎస్పి బాటలో

బీఎస్పీ ప్రాథమిక సభ్యత్వనికి

చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి పదవికి రాజీనామ

బిఆర్ఎస్ లో చేరిన కొంకటి శేఖర్

చొప్పదండి(జనసముద్రం న్యూస్): డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిన్న సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం ఎర్రవెల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తీసుకున్న ఏ నిర్ణయానికైనా నేను కట్టుబడి ఉంటూ, ఆర్ఎస్పి సార్ బాటలో నడుస్తానని తెలియజేస్తున్నాను ఇన్ని రోజులు నాకు సహకరించిన బీఎస్పీ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇకపై కేసీఆర్ నేతృత్వంలో తేలంగాణ పునర్నిర్మానం కోసం పాటు పాడుతాం అని కొంకటి శేకర్ అన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం కి ఘన నివాళి:సిపిఎం

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం పార్టీ కార్యాలయంలో వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతి వేడుకలకు యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం కార్యదర్శి ఎండి.జహంగీర్ హాజరై నివాళులు అర్పించి మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసిన కేంద్ర బలగాలు

మార్చి 19 జన సముద్రం న్యూస్ చింతపల్లి ఈనెల 19వ తేదీ ఉదయం 9 గంటలకు దేవరకొండ డిఎస్పి ఆధ్వర్యంలో చింతపల్లి మండలంలోని గోడకొండ రిజర్వాయర్ సమీపంలో ఐటీబిపి కేంద్ర బలగాల సిబ్బంది స్థానిక పోలీసులతో కలిసి చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చెక్ పోస్ట్ ఎలక్షన్ అయిపోయింతవరకు దాదాపు రెండు నెలల వరకు కొనసాగుతుందని దేవరకొండ డిఎస్పి తెలిపారు. దేవరకొండ డిఎస్పి తో పాటు నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, చింతపల్లి ఎస్సై బి.యాదయ్య సిబ్బంది పాల్గొన్నారు

పాత్రికేయులకు కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి

-జాతీయ జర్నలిస్టు సంఘాల డిమాండ్

-కోల్ కతాలో ముగిసిన ఐఎఫ్ డబ్ల్యూజే సమావేశాలు

జనసముద్రం న్యూస్ (హుజురాబాద్) దేశవ్యాప్తంగా పాత్రికేయులకు, పాత్రికేయేతర సిబ్బందికి మెరుగైన వేతనాల కోసం కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని పలు జాతీయ జర్నలిస్టు సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. నూతన వేజ్ బోర్డులో ప్రింట్ మీడియా జర్నలిస్టుతో పాటు ఎలక్ట్రానిక్, వెబ్, సోషల్ మీడియా జర్నలిస్టులను చేర్చాలని డిమాండ్ చేశాయి. సోమవారం కోల్ కతాలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) రెండు రోజుల జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు ముగింపు సందర్భంగా ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే), పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్స్ ఫెడరేషన్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్ యూజే) తదితర సంఘాలతో కూడిన నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఆర్గనైజేషన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు చెందిన దాదాపు రెండు వందల మంది ప్రతినిధులు పాల్గొన్నారు. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. 1955 నాటి వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని సవరించి, ప్రింట్ మీడియాతో పాటు ఎలక్ట్రానిక్, వెబ్, సోషల్ మీడియాలను చట్టం పరిధిలోకి తీసుకురావాలని సమావేశం కోరింది. పార్ట్ టైం రిపోర్టర్లు, గ్రామీణ విలేకరులకు వేజ్ బోర్డు అమలు చేయాలని, జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సమావేశం డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో మీడియా సంస్థలు జర్నలిస్టులను చట్టవిరుద్ధంగా, అక్రమంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నాయని ఆరోపిస్తూ,ఈ అక్రమ తొలగింపులను సమావేశం తీవ్రంగా ఖండించింది. అక్రమ తొలగింపు చర్యలపై న్యాయ పోరాటం చేయడానికి జాతీయస్థాయి లీగల్ కౌన్సిల్ ను ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది. దేశవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల అక్రమ తొలగింపు కేసులు, వేజ్ బోర్డు కేసులను లీగల్ కౌన్సిల్ కు అప్పగించాలని తీర్మానించారు. ప్రెస్ కౌన్సిల్ స్థానంలో జాతీయ స్థాయిలో మీడియా కౌన్సిల్ ఏర్పాటు చేయాలని, మీడియా కౌన్సిల్ కు అధికారాలను కల్పించి వివిధ జాతీయ స్థాయి జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలని సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అదేవిధంగా జాతీయ స్థాయిలో జర్నలిస్టులకు పెన్షన్ విధానం తీసుకురావాలని, వివిధ రాష్ట్రాలలో జర్నలిస్టు సంక్షమ నిధిని ఏర్పాటు చేయాలని సమావేశం కోరింది. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలలో జర్నలిస్టుల సమస్యలపై ఆయా రాష్ట్రాల ప్రతినిధులు నివేదికలు సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, గ్రామీణ జర్నలిస్టుల స్థితి గతులు, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు తదితర సమస్యలపై ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడుతాడి బాపురావు నివేదించారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ దులియా, ఎన్ యూజే అధ్యక్షుడు అశోక్ మాలిక్, సెక్రటరీ జనరల్ శర్మ పీటీఐ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఇందుకాంత్ దీక్షిత్, ప్రధాన కార్యదర్శి బలరాం సింగ్ దహియా, ఐఎఫ్ డబ్ల్యూజే ఉపాధ్యక్షులు విశ్వదేవ్ రావు, మోహన్ కుమార్, సంతోష్ చతుర్వేది, అతుల్ పాల్, విజయ్ పాల్(త్రిపుర), సంతోష్ మధుకర్(బీహార్) తదితరులు పాల్గొన్నారు. సమావేశాల అనంతరం జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు కోల్ కతాలోని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా(పీటీఐ) కార్యాలయాన్ని సందర్శించారు.

INDIAN FEDERATION OF WORKING JOURNALISTS

మంచి నీరు కోసం కాలని వాసుల ఆందోళన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 19 మహబూబాబాద్ మ్యూనిసిపాలిటి పరిధిలోని మంగల్ కాలనిలో కుళాయి ద్వారా అపరిశుభ్రంగా ఉన్న నీరు వస్తుందని కాలని వసూలు నీటి బావి వద్ద ఆందోలోన నిర్వహించారు. ఈ సందర్భంగా కాలని వాసులు మాట్లాడుతూ మంగల్ కాలనిలో మిషన్ భగీరథ ద్వారా నీరు వారంలో ఒకసారి కొద్దిమొత్తం లో అందుతున్నాయని,గతంలో కాలని వాసులకి మంచినీటి కోసమై తవ్విన బావి నీరు అపరిశుభ్రంగా ఉన్నాయని,బావి పక్కనే స్మశాన వాటి ఉందని , ఆప్రాంతంలో కొందరు ఆ నీటిలో నిమ్మకాయలు, కొబ్బరి కాయలు ,చెత్త వేయడం వలన కాలనిలో నీరు తగిన వారు అనారోగ్యంతో బాధపడుతున్నారని, ఎం ఎల్ ఏ అధికారులు స్పందించి తక్షణమే బావి నీటిని శుభ్రపరిచి , ఎండాకాలంలో కాలనీ వాసులకి నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాలని వాసులు రేష్మ, సుజాత, కవిత, అశ్విని, శ్రవంతి, స్వాతి, సరోజ , అరుణ, అచ్చి, ఫాతిమా పాల్గొన్నారు

సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు

అవగాహన సదస్సు షీ-టీమ్ నల్లగొండ పోలీస్ పోలీస్

జనసంద్ర న్యూస్ నాంపల్లి మార్చి 19ఆడపిల్లలను వేధించిన, అసభ్యకరంగా ప్రవర్తించిన ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలో మార్పిడి చేసిన తీవ్రమైన నేరంగా పరిగణించి కఠినంగా శిక్షలు విధించబడతాయని నాంపల్లి పోలీసులు అన్నారు. మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో షీ-టీమ్ ఈ-వ్ టీచింగ్, సోషల్ మీడియాపై పిల్లలకు పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ.... షీ- టీమ్ సోషల్ మీడియా మహిళలపై వేధింపులకు అడ్డుకట్ట వేసేందుకే ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని పిల్లలకు వివరించారు. పిల్లలకు ఎలాంటి ఆపద సమయంలోనైనా 100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు. ఆపద సమయంలో ఎక్కడున్నా మీ లొకేషన్ బట్టి మిమ్మల్ని సేవ్ చేస్తామని అన్నారు. ఎవరైనా ఆడపిల్లల పట్ల పోకిరి చేష్టలు ఎవరైనా చేస్తే ఉపేక్షించకుండా తక్షణమే కేసులు నమోదు చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చి కటకటాలకు పంపే ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, పాఠశాల డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్ బంధనాథం సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

చొప్పదండి(జనసముద్రం న్యూస్): మండలంలోని గుమ్లాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కోలపురి మల్లేశం తల్లి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను స్థానిక నాయకులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మంగళవారము రోజున పరామర్శించి ఒక రైస్ బ్యాగుతో పాటు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. వారివెంట గుర్రం భూమారెడ్డి, మునిగాల సుధాకర్ గౌడ్, ముద్దసాని రంగన్న, మునిగాల రాజేందర్, మునిగాల చందు, మండల లక్ష్మయ్య, కోలపురి శ్రీకాంత్, నిజానపురము చందు, పెద్ది రాజేందర్ తదితరులు ఉన్నారు.

నిర్మల కిషోర్ సేవల అభినందనీయం

జనసముద్రం న్యూస్, కోయ్యాలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, మార్చి 19, ఏలూరు జిల్లా,కొయ్యాలగూడెం మండలం, కొయ్యలగూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లిన నిర్మాల కిషోర్ ఆ పార్టీకి చేస్తున్న సేవకు ఫలితంగా ఆమె ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నారని అందుకు నిదర్శనంగా ఇటీవలే చిలకలూరిపేటలో జరిగిన ప్రధానమంత్రి సభలో సభ కార్యక్రమాలను నడిపించే బాధ్యతను ఆమెకు అప్పగించడం ప్రముఖులను సభకు పరిచయం చేయడం ఎంతో ఆనందదాయకమని ఆమె కొయ్యలగూడెం వాసి కావడం ఎంతో గర్వంగా ఉందని కొయ్యలగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జేష్ట రామకృష్ణ రావు అన్నారు కొయ్యలగూడెం ఆడపడుచు గా ప్రధానమంత్రి సభలో వక్తగా ప్రసంగించడం తమను ఎంతో ఆనందంపజేసిందని తమ గ్రామ ప్రతిష్టను దశదిశలా వ్యాపింపజేసిన నిర్మల కిషోర్ ను పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో దృశ్యాలవతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు రానున్న రోజుల్లో నిర్మల కిషోర్ మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని వారు కాంక్షించారు ఈ కార్యక్రమంలో బలుసు.నాగేశ్వరరావు, బెల్లాన శ్రీను,బొమ్మ బాబు, మహాశివ, బట్టు.నారాయణరావు,కర్రి. అన్నవరం, రౌతు.శ్రీను,కొత్తా.రమ, రాచూరి.మదన్, కాగితాల.గోపి,కరోతు. నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

APGEA
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం
జిల్లా కార్యవర్గ సమావేశం

ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలి. ఉద్యోగ సంఘాలు వెల్లడి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టు మార్చి 18

ఉద్యోగులందరూ సమక్యంగా పనిచేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పటిష్ట పరచడానికి కృషి చేయాలని అప్పుడే మన సమస్యలన్నీ పరిష్కరించబడతాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ K . R% సూర్యనారాయణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గోంతి ఆస్కరరావు సూచించారు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం లో ఉన్న డాక్టర్స్ బిల్డింగ్ లో జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూల దృక్పథంతో ఉండి వారి సమస్యలన్నీ పరిశీలించాలని తద్వారా ఉద్యోగులు మన్న ల్ని పొందాలని, క్షేత్రస్థాయిలో సంఘాలను బలోపేతం చేయాలనిసూ చించారు,సంఘ పటిష్టపరచడానికి తగు సూచనలు సలహాలు తీసుకొని, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొంటారనిచెప్పారు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఉద్యమాల పురటి గడ్డని కేర్ సూర్యనారాయణ గారు సూచించారు వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని,సచివాలయ ఆరోగ్య కార్యకర్తలును గ్రేడ్ -2 చెయ్యాలని, యాప్ ల భారము తగ్గించాలని, మిగిలిపోయిన కాంట్రాక్టు ఉద్యోగలను రెగ్యులర్ చేయాలని సూచించారు వివిధ డిపార్ట్మెంట్ ల విషయాలుపై చర్చించారు APGEA జిల్లా అధ్యక్షులు నల్లా అప్పారావు, జిల్లా కార్యదర్శి NSV రామకృష్ణ, జె. గోవిందరావు, APGEA స్టేట్ కార్యదర్శి రమేష్ vro సంఘ అధ్యక్షులు రాంబాబు మిగతా నాయకులు మాట్లాడారు కార్యక్రమంలో జిల్లా రాష్ట్ర స్థాయి తాలూకా నాయకులు పాల్గొన్నారు

ఎలక్షన్ కమిషన్ నిబంధనలు పాటించని అధికారులు

జనసముద్రంన్యూస్, మార్చి19, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చి రెండు రోజులు అవుతున్నా వెల్దుర్తి మండలంలోని పట్లవీడు సచివాలయంలో గల ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి కి సంబంధించిన వాల్ పోస్టర్స్ తొలగించక పోవడం గమనార్హం. ఇప్పటికైనా ఆ పోస్టర్స్ తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. అధికార పార్టీకి ఒక రూల్, ప్రతిపక్ష పార్టీలకు ఒక రూల్ ఉండదు కదా.. ప్రతిపక్ష టీడీపీ కి సంబంధించిన ప్రకటన తాలూకు పోస్టర్స్ తొలగించినపుడు అధికార పార్టీకి చెందిన పోస్టర్స్ తొలగించక పోవడం రెవెన్యూ అధికారుల వైఫల్యం గా ప్రజలు భావిస్తారు, కావున ఎలక్షన్ కోడ్ నిబంధనలు పాటించాలని ప్రజలు సూచిస్తున్నారు.

కింటుకూరు గ్రామానికి తక్షణమే ప్రభుత్వ పాఠశాలను

అంగన్ వాడి కేంద్రం,హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలి.భారత్ ఆదివాసి పార్టీ డిమాండ్

జన సముద్రం న్యూస్ రంపచోడవరం మార్చి 19: కింటుకూరు గ్రామానికి తక్షణమే ప్రభుత్వ పాఠశాలను,అంగన్ వాడి కేంద్రం,హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెల్లం శేఖర్ మాట్లాడుతూ...భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి అవుతున్న నేటికీ అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం, రంపచోడవరం మండలం, ఆకూరు గ్రామ పంచాయితీలోని కింటుకూరు గ్రామం ఆధునిక ప్రపంచంతో సంబంధం లేకుండా ఉంది.ఈ గ్రామానికి నేటికీ ప్రభుత్వ పాఠశాల,అంగన్ వాడి కేంద్రం,హెల్త్ సబ్ సెంటర్,అర్.ఓ ప్లాంట్ ద్వారా సురక్షిత త్రాగునీరు,తారు రోడ్డు,కాలనీ ఇళ్లు ఏర్పాటు చేయాలేదన్నారు.ప్రస్తుతం కింటుకూరు గ్రామంలో సుమారు 23 కుటుంబాలులో,సుమారు పది మంది అంగన్ వాడి కేంద్రానికి,ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న అకూరు గ్రామ పంచాయితీలోని కోయల గూడెం గ్రామానికి వెళ్తున్నారన్నారు.ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు మారుతున్న నేటికీ కింటుకూరు గ్రామానికి రోడ్డు లేక పోవటంతో అంబులెన్స్ గానీ ఇంటి ఇంటికి వచ్చే రేషన్ వేకిల్ గానీ రావటం లేదన్నారు.ఈ గ్రామం లో చిన్న పిల్లల నుండి ముసలి వయస్సులో ఉన్న ఎవరికి అనారోగ్యానికి గురైన,గర్భిణి స్త్రీలు అయిన నేటికీ డోలు కట్టి మోయవల్సిందే అన్నారు.ఈ గ్రామానికి ప్రభుత్వ పాఠశాల,అంగన్ వాడి కేంద్రం,సురక్షిత త్రాగునీరు అర్.ఓ ప్లాంట్,తారు రోడ్డు,కాలనీ ఇళ్లు మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు దృష్టికి వెళ్లిన్న ఎటువంటి ప్రయోజనం లేదని పాలంచి లక్ష్మణ్,మడి బజారు దొర,పాలంచి లలిత మొదలగు ప్రజలు భారత్ ఆదివాసి పార్టీ నాయకులు దృష్టికి తీసుకు వచ్చారన్నారు.వేసవి కాలం సమీపిస్తుండటంతో గ్రామంలో ఉన్న చేతి పంపు పని చేయక పోవటంతో కాలువలో చెలమ నీరు త్రాగుతున్నారు.కావున తక్షణమే ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి కింటుకూరు గ్రామానికి ప్రభుత్వ పాఠశాల,అంగన్ వాడి కేంద్రం,హెల్త్ సబ్ సెంటర్,తారు రోడ్డు,సురక్షిత త్రాగునీరు అర్.ఓ ప్లాంట్,సెల్ టవర్ మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మడకం గంగ రాజు,పాలంచి లక్ష్మణ్,పాలంచి గంగన్న దొర,పాలంచి సీతన్న దొర,పాలంచి సత్తి బాబు,మడి బాజారు దొర,మడి రామన్న దొర,పాలంచి లలిత,పాలంచి భద్రమ్మ,మడి రామాయమ్మ,మడి మల్లమ్మ,పాలంచి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

Shot on OnePlus

ప్రచార ప్రసార మాధ్యమాల్లోని పెయిడ్ ఆర్టికల్స్ పై గట్టి నిఘా

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మార్చి 18తాజా మార్గదర్శకాలపై ప్రచార మాధ్యమాలు సమగ్ర అవగాహన కలిగియుండాలి...ఎంసిఎంసి అనుమతి పొందిన పిదపే పొలిటికల్ అడ్వటైజ్ మెంట్ల ప్రచారం చేయాలి...జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి.ఏలూరు,మార్చి,19 : ఎన్నికల ప్రవర్తనా నియమావళికి ఎటువంటి ఉల్లంఘనలు జరగకుండా ఎన్నికల రాజకీయ ప్రకటనలు ప్రసారం చేయాలనీ జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా అదనపు ఎన్నికల అధికారి శ్రీమతి బి. లావణ్య వేణి కేబుల్ ఆపరేటర్ లకు సూచించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ప్రచార మాధ్యమాలు, కేబుల్ ఆపరేటర్లు అనుసరించాల్సిన విధి విధానలను వివరించేందుకు జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి అధ్యక్షతనసమావేశం జరిగింది. సమావేశంలో ఏలూరు జిల్లాలోని కేబుల్ ఆపరేటర్లు, ఎం సి ఎం సి కమిటీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ బి.లావణ్య వేణి మాట్లాడుతూ ప్రచార మాధ్యమాల్లో ప్రచురితము మరియు ప్రసారమయ్యే పెయిడ్ ఆర్టికల్స్ పై గట్టి నిఘా ఉంటుందని ఈ విషయంలో ప్రచార మాధ్యమాల ప్రతినిధులు ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రచార మాధ్యమాలు అనుసరించాల్సిన విధి విధానాపై భారత ఎన్నికల కమీషన్ జారీ చేసిన తాజా మార్గాదర్శకాలు, చట్టాలు మరియు భారత ఉన్నత న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాల అనుగుణంగా మీడియా యూనిట్లు ప్రవర్తించాలని కోరారు. సార్వత్రిక ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థుల రాజకీయ ప్రకటనలు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచార ప్రకటనలు పరిశీలించేందుకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని నియమించడం జరిగిందన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి పొందిన రాజకీయ ప్రకటనలను మాత్రమే ప్రసారం చేయాలన్నారు. ప్రింట్ మీడియా లో పోలింగ్ ముందు రోజు మరియు పోలింగ్ రోజున ప్రచురించే ప్రకటనలకు ఎంసిఎంసి ద్వారా తప్పనిసరిగా అనుమతి తీసుకోవలసి ఉంటుందన్నారు. ప్రకటనలలో కుల, మత, భాషాపరమైన, అంశాలు ఉండకూడదన్నారు. ప్రకటనలలో ఇతరులను కించపరిచే అంశాలు, సమాజంలోని వివిధ వర్గాలు, ప్రజలు, కుల,మత పరమైన విమర్శలు, విద్వేషాలను రగిల్చే, దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగించే ఉండకూడదన్నారు అనుమతించిన ప్రసార అంశాలు కాకుండా వాటికి అదనంగా వేరే అంశాలు జతచేసి ప్రసారం చేయకూడదన్నారు. ప్రకటన అనుమతి కోసం అభ్యర్థి దరఖాస్తు చేస్తారని, ప్రసార అంశాలను ప్రసార తేదీకి మూడు రోజులు ముందుగా ఎంసిఎంసి వారికి అనుమతి నిమిత్తం అందజేయాలన్నారు. ఎన్నికలలో పోటీ చేసి అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రకటనలకు అనుమతుల కోసం నిర్దిష్ట దరఖాస్తు లో దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందన్నారు. ఏ ఏ తేదీలలో ప్రసారం చేస్తారో%బ% దరఖాస్తులో తెలియజేయవలసి ఉంటుందన్నారు. అనుమతి పత్రంలో తెలియజేసిన తేదీలలో మాత్రమే ప్రసారం చేయాలనీ, ప్రసారం చేసే వీడియోలో అనుమతి అనుమతి పొందిన ఆర్డరు కాపీ నెంబరు ను కూడా సంబంధిత ప్రకటన, ప్రచారంలో ముద్రించవలసివుంటుందన్నారు. ఈ విషయాన్ని అన్ని ప్రచార మాధ్యమాలు తప్పనిసరిగా గమనించాలని కోరారు. వివాదాస్పద సమాచారాన్ని పూర్తిగా ధృవీకరించిన అనంతరమే ప్రసారం చేయాలనీ, రూమర్లు, అనధికార సమాచారాన్ని వ్యాప్తి చేసేవారిపై సెక్షన్ -126 (1)బి ప్రజా ప్రాతినిధ్యచట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసీ హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ ప్రకటనలు ప్రసారం చేస్తే సంబంధిత కేబుల్ ఆపరేటర్లపై చర్య తీసుకుంటామన్నారు. ఎంసిఎంసి అనుమతి లేకుండా చేసే ప్రకటనలు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా పరిగణిస్తూ చట్టప్రకారం తగుచర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి లోక్ సభ అభ్యర్థి రూ.95 లక్షలు, శాసన సభ అభ్యర్థి రూ.40 లక్షల మేర వ్యయం చేసేందుకు అమమతి ఉందన్నారు. ఎంసిఎంసి ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలలో చేసే ప్రచార ఖర్చులను అభ్యర్థుల ఎన్నికల ఖర్చులో చేర్చేందుకు సంబంధిత రిటర్నింగ్ అధికారులకు వివరాలు సమర్పిస్తుందన్నారు.పెయిడ్ న్యూస్ అంశాన్ని సునిచితంగా పరిశీలించజడం జరుగుతుందన్నారు. నిర్ధేశించిన పెయిడ్ న్యూస్ ను గణించి ఆవ్యయాన్ని సంబంధిత అభ్యర్థి ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎంతో పారదర్శకంగా నిర్వహించే విషయంలో మీడియా సహకరించాలని జేసీ విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఎన్నికల ప్రచారానికి సంబంధించి ముద్రించే కరపత్రాలు తదితరాలపై తప్పనిసరిగా ప్రింటింగ్ ప్రెస్ పేరు, ప్రతుల సంఖ్య ముద్రించియుండాలని లేనిఎడల అటువంటి వాటిని గుర్తించి సంబంధిత ప్రింటర్స్ కు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ,యం సి యం సి సభ్యులు కే.బాబ్జి, జిల్లా పౌర సంబంధాధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు, ఎంసిఎంసి సభ్యులు వి. మధుసూర్య ప్రకాష్, రెహ్మాన్ అలీ ఖాన్, జిల్లాలోని కేబుల్ ఆపరేటర్ లు పాల్గొన్నారు

ఇందిరా నగర్ -2లో ఓపెన్ జిమ్ నిర్మాణ పనులను పరిశీలించిన గంకల కవిత అప్పారావు

మండుటెండలో మధ్యాహ్న భోజన విరామం

లేకుండా పనులలో నిమగ్నం అయినా గంకల కవిత అప్పారావు

శ్రీనివాస్ నగర్ లో 24ఐ7 మంచి నీటి

పనులపై గ్రామస్తులతో కలిసి గంకల ప్రత్యేక పర్యటన

జనసముద్రం న్యూస్, కంచరపాలెం,విశాఖపట్నం,మార్చ్19,48వ వార్డులో వార్డు ప్రజల యొక్క ఓపెన్ జిమ్ కళ నెరవేరనుందని గంకల కవిత అప్పారావు అన్నారు.గుడ్ మార్నింగ్ గంకలతో వార్డ్ అభివృద్ధి తథ్యమని 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు అన్నారు.ఇందిరానగర్ -2 ప్రాంతంలో ఓపెన్ జిమ్ లేదని ఏర్పాటు చేయాలని వచ్చిన వినతి మేరకు ఇందిరా నగర్ -2లో ఓపెన్ జిమ్ ఏర్పాటు పనులను గంకల సోమవారం నాడు పరిశీలన చేసారు.ఇందులో భాగంగా గ్రామస్తులతో కలిసి లో 24ఐ7 మంచి నీటి గుంతలు పునరుద్దరణ పనులను,నీటి గుంతలపై నూతన రోడ్డు నిర్మాణ పనులను మండుటెండలో మధ్యాహ్న భోజన విరామం లేకుండా చెప్పట్టారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వార్డులో గల ఇందిరానగర్ -2 ప్రాంతంలో ఓపెన్ జిమ్ లేదని ఏర్పాటు చేయాలని వచ్చిన వినతి మేరకు జీవీఎంసీ కౌన్సిల్లో చర్చించి 12లక్షలు రూపాయలతో ఇందిరానగర్ -2 ప్రాంతంలో ఓపెన్ జిమ్ పనులు ప్రారంభించడం జరిగిందని ఇందులో భాగంగా ఓపెన్ జిమ్ నిర్మాణంలో అడ్డంకిగా ఉన్న చెట్లు,కొమ్మలను తొలగించడం జరిగిందని,ఓపెన్ జిమ్ నకు ఆనుకొని ఉన్న ప్రహరీ గోడ నిర్మాణం,మరమ్మతులు పనులను మధ్యాహ్న భోజన విరామం లేకుండా ప్రజలతో,కార్మికులతో కలిసి జిమ్ పనులు చేపట్టారు.అతి త్వరలో వార్డు ప్రజలకు ఓపెన్ జిమ్ అందుబాటులో రానున్నదని అన్నారు.ఇందులో భాగంగా వార్డులో గల శ్రీనివాస్ నగర్ లో నిర్మాణ దశలో ఉన్నటువంటి నిర్మాణ పనులను గ్రామస్తులతో కలిసి పరిశీలన చేయడం జరిగిందని, 24/7 మంచినీటి కోసం తవ్వినటువంటి గుంతల వలన పలు ప్రమాదాలకు గురి అవుతున్నాయని వచ్చిన ఫిర్యాదు మేరకు మంచినీటి గుంతలపై కాంక్రీట్ తో నూతన రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని వార్డ్ అభివృదే ద్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.వార్డ్ ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో సంప్రదించాలని అన్నారు.ఈ సందర్భంగా అడిగిన వెంటనే మహిళా కార్పొరేటర్ అయినప్పటికి అభివృద్ధి పనుల పట్ల కౌన్సిల్ లో చర్చించి వార్డ్ కు అభివృద్ధి నిధులు తెప్పిస్తున్న గంకల కవిత అప్పారావు పట్ల వార్డ్ ప్రజలు అభిమానం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

తలారి రంగయ్య ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బోయ గిరిజమ్మ

జన సముద్రం న్యూస్,19మార్చి,కళ్యాణదుర్గం.2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుత అనంతపురము పార్లమెంట్ సభ్యులు, రానున్న ఎన్నికలలో కల్యాణదుర్గం నియోజక వర్గ వై.యస్.ఆర్.సి.పి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ తలారి రంగయ్య గారి ఆధ్వర్యంలో కల్యాణదుర్గం పట్టణంలోని 24వ వార్డు గరీబ్ నగర్ కాలనీ, కల్యాణదుర్గం రూరల్ మండలం పాపంపల్లి మరియు మారేపల్లి గ్రామాలలో నందు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు, శ్రీ తలారి రంగయ్య గారితో పాటు ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, రానున్నరోజుల్లో ప్రజలకు సంక్షేమం-అభివృద్ధి మరింత చేరువ కావాలంటే, ప్రజలందరూ 2024 ఎన్నికలలో వై.యస్.ఆర్.సి.పి ప్రభుత్వానికి అండగా నిలిచి, శ్రీ తలారి రంగయ్య గారిని ఎమ్మెల్యే గా గెలిపించి, జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలందరికీ పిలుపునిస్తూ పార్టీ శ్రేణులతో కలిసి ఉత్సాహంగా ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం మునిసిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, అనంతపురము వై.యస్.ఆర్.సి.పి జిల్లా అధ్యక్షులు, స్థానిక జడ్.పి.టి.సి, యం.పి.పి, కౌన్సలర్లు, వివిధ కార్పోరేషన్ చైర్ పర్సన్లు, డైరెక్టర్లు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు మరియు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కడప జిల్లాలో "స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో" అక్కాచెల్లెళ్లు... అన్నా తమ్ముళ్లు.. రాజకీయ పోరు

ఈ రాజకీయ పోరు, స్వర్గీయ "వైయస్ రాజారెడ్డి" మనవళ్ళు.. మనవరాలు.. మధ్య పోరాటం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మార్చ్ 19 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోరైల్వేకోడూరు మండల అధ్యక్షుడు, సయ్యద్ అహ్మద్ మాట్లాడుతూ.... నేడు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కడప ఎంపీగా, స్వర్గీయ వివేకానంద రెడ్డి కూతురు "సునీత రెడ్డి " పులివెందుల ఎమ్మెల్యేగా పోటీ చేయబోతున్నారు.. అనే ఊహాగానాలు పత్రికలలో మరియు మీడియాలో ప్రచారం జరుగుతున్నది.. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ కడప ఎంపీగా షర్మిలమ్మను గెలిపించుకుంటేనే వారు పార్లమెంటు చట్టసభలో కెళ్ళి వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయ నిజమైన వైఎస్ వారసురాలిగా తమ సత్తా చాటి.. పాలకులకు ముచ్చెమటలు పట్టించే సత్తా ఒక్క షర్మిల అమ్మకు తప్ప, మరి ఏ ప్రాంతీయ పార్టీ అధినాయకులకు అంత సత్తా లేదు.. జీ హుజూర్ అని కాళ్ళ బేరానికి పడిపోయే అలాంటి నాయకులకు కాకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు ఆలోచించే మా వైయస్ షర్మిలమ్మ కడప ఎంపీగా గెలిచి పార్లమెంటులో తన గలాన్ని వినిపించాలని మరియు రాహుల్ గాంధీ పి యం అయ్యి దేశ భవిష్యత్తు కాపాడాలని ఆ భగవంతునితో ఎల్లవేళలా ప్రార్థిస్తున్నట్టు తెలియజేశారు, ఒకవేళ ఈ ఊహాగానాలు నిజమైతే ప్రాంతీయ పార్టీలు చిత్తుచిత్తుగా ఓడిపోతారని జోస్యం చెప్పారు, వైయస్ వివేకానంద రెడ్డి గారు మరణించి ఐదు సంవత్సరాలు అయినప్పటికీ ఆ కుటుంబానికి ఇంతవరకు న్యాయం లభించలేదని మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి న్యాయం జరగనప్పుడు... సామాన్య ప్రజలకు, ఈ రాష్ట్రంలో న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే డబల్ ఇంజన్ సర్కార్ కాంగ్రెస్ వస్తేనే ఆంధ్రప్రదేశ్ సస్యస్ శ్యామలంగా ఉంటుందని, లేకుంటే దేశంలో 29 రాష్ట్రాలలో అత్యంత పేద రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ నిలబడి పోతుందని హెచ్చరించారు.. పేద ,బడుగు ,బలహీన , వర్గాలకు ఆపద్బాంధవుడు కాంగ్రెస్ పార్టీ మాత్రమే.. కావున దయచేసి మీ ఓటు పేదల ప్రభుత్వానికా... పెత్తందారీ వ్యవస్థ కా... అని ప్రశ్నించుకొని ఓటు వేయాల్సిందిగా కోరడమైనది.

పదవ తరగతి విద్యార్థికి అన్యాయం

పొరపాటు స్కూల్ ప్రిన్సిపల్ దా.... పదో తరగతి బోర్డుదా

నష్టపోయిన విద్యార్థికి న్యాయం జరిగేనా

జనసముద్రంన్యూస్, మార్చి 19,పల్నాడు జిల్లా, కారంపూడి.కారంపూడి లోని కస్తూర్బా గాంధీ పాఠశాలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని ప్రియాంక భాయ్ అన్యాయం జరిగింది .ఆమెకు జరిగిన అన్యాయాన్ని పరిష్కరించేదెవరు.. అసలు తప్పు ఎవరిది స్కూల్ ప్రిన్సిపాల్ దా... ఎస్ ఎస్ ఎస్సి బోర్డు యాజమాన్యం దా.. విద్యార్థిని ప్రియాంక పరీక్ష కేంద్రానికి వెళ్ళి తెలుగు పరీక్ష రాయాల్సి ఉండగా ఇన్విజిలేటర్ హిందీ పేపర్ ఇవ్వటంతో ప్రియాంక అయోమయానికి గురైంది. తెలుగు పేపర్ కదా నాకు హిందీ పేపర్ ఇచ్చారని ఎంత మొత్తుకున్నా ఇన్విజిలేటర్ కానీ అక్కడ ఉన్న అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో ఏమి చేయాలో తోచక అయోమయ స్థితిలో ఎగ్జామ్ హాల్లో టైం ముగిసే వరకు అంతే కూర్చొని బోరున విలిపించింది.. నీకు హిందీ పేపర్ వచ్చింది అదే రాయాలంటూ ఇన్విజిలేటర్ చెప్పడంతో విద్యార్థినికి ఏం చేయాలో తెలియక నిర్ధాంతపోయింది. పరీక్ష అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులకు చెప్పడంతో అసలు విషయం బయటకు వచ్చింది. ప్రియాంక హాల్ టికెట్ లో సైతం మొదటి లాంగ్వేజ్ గా హిందీ ఉండడం విశేషం . కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపాల్ ని వివరణ అడగ్గా ఎక్కడ పొరపాటు జరిగిందో అర్థం కావటం లేదని బోర్డు లోనే పొరపాటు జరిగి ఉండొచ్చని ఆమె తెలిపింది ఎవరు ఏది చేసినా ప్రియాంకకి న్యాయం జరగాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

మరొక్కసారి జగనన్న ప్రభుత్వం తథ్యం

బిముఖ్యమంత్రి సంక్షేమమే తోటను

విజయ తీరాలకు తీసుకువెళ్తాయి

ఎన్నికల ప్రచారంలో రాంజీ

గోకవరం జనసముద్రం న్యూస్ మార్చ్ 19 గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే అతి త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మాజీ మంత్రి తోట నరసింహాన్ని విజయతీరాలకు తీసుకువెళ్తాయని, నరసింహం తనయుడు, వైసీపీ యువ నాయకుడు తోట రాంజీ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని గోకవరం మండలం, వెదురుపాకలో ఎన్నికల ప్రచారంలో రాంజీ పాల్గొన్నారు. గ్రామంలోని గడపగడపకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో గోకవరం మండలంలో కోట్లాది రూపాయల అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరొక్కసారి రెపరెపలాడడం తధ్యమన్నారు. అదేవిధంగా తన తండ్రి తోట నరసింహం మంత్రిగా, ఎంపీగా ఉన్న సమయంలో జగ్గంపేట నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి చిరస్థాయిగా నిలిచిందని , ఆ విషయాన్ని ఓటర్లే తమ దృష్టికి తీసుకువస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. పార్టీలకతీతంగా తోట నరసింహం అభిమానులు ప్రతి గ్రామంలోనూ, ప్రతి ఇంటిలోనూ ఉన్నారన్నారు. వీరంతా నరసింహం గెలుపుకు కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తోట నరసింహం అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి రక్షణ కవచం ఓటు హక్కు

చిట్వేలి జనసముద్రం న్యూస్ మార్చి 19

అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది చాలా ముఖ్యమైనది అవినీతి పాలనను అంత మోదించడానికి సరైన ప్రజా ప్రతినిధులు ఎన్నుకోవడానికి భారత రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధమే ఓటు హక్కు అలాంటి ఓటు హక్కును ప్రతి భారతీయ పౌరుడు వినియోగించుకోవాలని మండల తాసిల్దార్ ఎంపీడీవో కోరారు స్వేచ్ఛ వాతావరణంలో ఎన్నికలు జరిపే దానికి ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉందని కాబట్టి ప్రతి ఓటు హక్కు కలిగిన పౌరుడు విచక్షణా జ్ఞానముతో ఆలోచించి ఎవరైతే ప్రజలకు సేవ చేయడానికి సరైన వ్యక్తి అని భావిస్తారో ప్రజాస్వామ్య మనుగడకు మీరు ఎన్నుకున్నటువంటి ప్రజాప్రతినిధులే కారణమవుతారని కాబట్టి నీతి నిజాయితీ ప్రజాసేవకు అంకితమైనటువంటి వ్యక్తులను మీ అపురూపమైన ఓటు హక్కును వేసి వేయించి అలాంటి వ్యక్తులను శాసనసభకు పంపాలని వారు కోరారు చిట్వేలి మండలంలో అనేక ప్రాంతాలలో ఓటు హక్కు విలువను తెలియజేస్తూ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఈరోజు అంగనవాడి డ్వాక్రా రెవెన్యూ పంచాయతీరాజ్ సిబ్బందితో కలిసి తాసిల్దార్ కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు కూడలి వరకు వచ్చి అక్కడ మానవహారం గా నిలబడి ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శేషం రాజు ఐ సి డి ఎస్ సి డి పి ఓ రాజేశ్వరి ఏపీఎం చంద్రకళ మండల విద్యాశాఖ అధికారి కోదండ నాయుడు అంగన్వాడీ టీచర్స్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

రైతుబంధుపై మాట మార్చిన ప్రభుత్వం

మార్చి 19 జనసముద్రం న్యూస్ చింతపల్లి

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలను నెరవేర్చకపోగా కనీసం రైతులకు రైతుబంధు ఇవ్వని ప్రభుత్వం ఉంటే ఎంత లేకుండా ఎంత అని సిపిఎం మండల కార్యదర్శి ఉడుగుంట్ల రాములు అన్నారు. ఎలక్షన్లో ఊహ కందని హామీలు ఇచ్చి మూడు శాతం ఓట్లతో గెలిచి రైతులను నట్టేట ముంచిందని వారన్నారు. తర్వాత ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చెల్లిస్తానని, రైతు బంధు డబల్ పెంచుతామని హామీ ఇచ్చి ఎలక్షన్లో ఓట్లు వేయించుకొని తెలంగాణ రైతన్న లను, మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెల్లుతుందని, ఇదిలా ఉంటే రానున్న రాజ్యసభ ఎన్నికల్లో ప్రజల తగిన గుణపాఠం చెప్తారని వారన్నారు. రైతులకు మొదటగా ఎకరం ఉన్నవారికి, తర్వాత మూడెకరాలు ఉన్న వారికి మాత్రమే రైతుబంధు వచ్చిందని మిగతా రైతన్నలకు రైతుబంధు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

వృద్ధులు వితంతువులు వికలాంగులకు పాత పింఛన్ విధానమే కొనసాగుతుందని, ఇంతవరకు ఎక్కడ వృద్ధులకు వితంతువులకు , వికలాంగులకు ఆసరా పింఛన్ ఇవ్వలేదని, గత రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలలకోసారి ఇస్తే, ఈ రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా కొనసాగిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ, రైతుబంధు ఇవ్వకపోతే అన్ని బ్యాంకుల ముందట,తాసిల్దార్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాములు ఎల్లయ్య మల్లయ్య, సర్దార్ తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయులు బడికి రారా

-సమయ పాలన పాటించనిఉపాధ్యాయులు

-చర్యలు తీసుకోవాలని నల్లగొండ డి ఈ ఓ కు వినతిపత్రం అంద జేసిన ఎస్ ఎఫ్ ఐ నాయకులు

జనసముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి19

దేవరకొండ నియోజకవర్గం, తెల్దేవరపల్లి ,చందంపేట మండలం లో బడికి పోని ఉపాధ్యాయులనూ సస్పెండ్ చేయాలని. దామరచర్ల మండలం,పెద్దతండ,ఇంద్రనగర్, పాఠశాల ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని పిల్లలు లేకుండా ఉన్నట్టు చూపించి విద్యాశాఖాధికారులను తప్పుదోవ పట్టించిన ఉపాధ్యాయుల జీతాలు రీకవరి చేయించాలని తిమ్మాపురం పుట్టలగడ్డ సమయపాలన కాక ముందే పాఠశాల కు తాళ్ళం వేసిన ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని అనుమతి లేకుండా 6రోజులు సెలవులు తీసుకున్న తిమ్మాపురం ప్రధానోపాధ్యాయులు పలు అంశాలపై నల్లగొండ జిల్లా డిఈఓ కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది.

గుండెపోటుతో మహిళ మృతి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 19

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బంజారా తండా గ్రామానికి చెందిన బానోత్ మాంగని వయసు 54 సంవత్సరాలు ఈరోజు సుమారు మూడు గంటలకు గుండెపోటుతో మృతి చెందింది మృతురాలికి ముగ్గురు పిల్లలు వాళ్ల వివరాలు ఈమెకు భర్త: పేరు తావూరియా పెద్ద కుమారుడు: నరేష్ చిన్న కుమారుడు: రాము కూతురు: అనిత ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుచున్నాము

కొత్త ఓటు నమోదుకు మరో చివరి అవకాశం

జనసముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:19

ఆంధ్రప్రదేశ్ లో మే 13వ తేదీకి ఎన్నికలు నిర్ణయించడంతో కొత్త ఓటు నమోదుకు మరోసారి చివరి అవకాశం కల్పించిన ఎన్నికల కమిషన్..ఏప్రిల్ 15వ తేదీలోగా 18 ఏళ్ల వయసు నిండిన వారికి కొత్త ఓటు నమోదుకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు..

ఈ ఉత్తర్వుల నేపథ్యంలో 18 ఏళ్లు వయసు నిండిన వారు ఇప్పటివరకు ఓటు నమోదు చేసుకొని వారు ఓటు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించింది ఈ అవకాశాన్ని అర్హత కలిగిన వారు ఉపయోగించుకోవచ్చు.

సిరిగిరాజు గాన్వితా వర్మ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం కార్యక్రమం

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మార్చ్ 19

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లిమండలంగోవిందంపల్లిగ్రామపంచాయతీ సిరిగిరాజుపల్లె వాస్తవ్యులు దక్ష రాజు. వాణి, సిరిగి రాజు కిరణ్ కుమార్ రాజు దంపతుల చిన్నారి గాన్విత వర్మ ప్రథమ పుట్టినరోజు సందర్భంగా వారి బంధువులు సిరిగిరాజు దిలీప్ రాజు సిరిగిరాజు అనిల్ బాబాయ్ మరియు బంధువులు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించి చిన్నారుల మధ్యన వృద్ధుల మధ్యన భారీ కేక్ కట్ చేసి చిన్నారులకు వృద్ధులకు దివ్యాంగులకు పంచి అనంతరం మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం వారి చేతుల మీదగా వడ్డించారు చిన్నారి సిరిగి రాజు గాన్వితా వర్మ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఎంతో మంది పేదల ఆకలి తీర్చాలని జీవనజ్యోతి ఆనంద నిలయము నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ పేరుపేరునా ప్రత్యేకంగా ప్రత్యేకమైన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ వారి కుటుంబానికి గొప్ప ధన్యవాదాలు తెలిపారు

19-03-2024మధ్యాహ్నం.౧౨30 నుండి 0౩00 గంటల వరకు ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లిమండలం గోవిందం పల్లె గ్రామపంచాయతీ సిరిగిరాజు పల్లె గ్రామ వాస్తవ్యులు దక్షిరాజు. వాణి శిరిగిరాజు కిరణ్ కుమార్ రాజు ముద్దుల కుమార్తె సిరిగిరాజు గాన్విత వర్మ మొదటి పుట్టినరోజుసందర్భంగా భారీ కేక్ కట్చేసిఅనంతరంచిన్నారులకువృద్ధులకుదివ్యాంగులకు ఖరీదైన మహోన్నత అన్నదానం అనేక రకాల స్వీట్లతో అనేక రకాల భోజనాలతో అనేక రకాల కూరలతో జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో అందరి ఆకలి తీర్చిన సిరిగిరాజు వారి కుటుంబానికి జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు సిరిగిరాజు గాన్వితవర్మ కి ప్రత్యేకమైన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఎంతో మంది పేదల ఆకలి తీర్చాలని గొప్ప కృతజ్ఞతలు ద్వారా తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరియు శుభకార్యాలకు అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను

9703105755,7386101853

కొత్తగూడెం మెడికల్ కాలేజీ సమస్యలపై విచారణ కమిటీని ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా

జనసముద్రం మార్చి 19

జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఉమ్మడి ఖమ్మం.

మెడికల్ కాలేజీలో విద్యార్థులు హాస్టల్లో కనీస సౌకర్యాలులేవని,హాస్టల్ఫుడ్నాణ్యత లేదని, త్రాగునీరు సక్రమంగా అందించడం లేదని, మెస్ చార్జీలు వసూలు చేస్తున్నారని, అధిక బస్సు చార్జీలు వసూలు చేస్తున్నారని, ప్రిన్సిపల్, అసిస్టెంట్లు క్రమశిక్షణ నెపంతో రాత్రులు హాస్టల్ క్యాంపస్ లోకి ప్రవేశించి, వీడియోలు రికార్డ్ చేస్తూ బెదిరిస్తూ విద్యార్థులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని వారు క్రీడలుఇతరసాంస్కృతికకార్యక్రమాల్లో పాల్గొనడానికి కూడా అనుమతించడం లేదని భద్రాద్రి కొత్తగూడెం లోని మెడికల్ కాలేజీ ఎదుట, కలెక్టరేట్ ఎదుట వైద్య కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు సోమవారం ధర్నా చేశారు.

దీనికి సంబంధించి శ్రీమతి ఎస్. ప్రసూన రాణి జడ్పీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షతన విచారణ కమిటీని జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారు.

ఈ కమిటీలో యు. శ్రీనివాసరావు చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ మరియు కే. సూర్యనారాయణ జిల్లా ఉద్యానవన అధికారి సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ పై ఆరోపణలపై విచారణ జరిపి మార్చ్ 22 సాయంత్రం ఐదు గంటల లోపు నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదేశించారు.

పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుంది: గొడిశాల రామనాథం

పినపాక, మార్చి 19 ,జన సముద్రం న్యూస్.

కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా పనిచేసే ప్రతి నాయకుడికి, కార్యకర్తకి గుర్తింపు తప్పక లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజుల క్రితం 37 కార్పొరేషన్లకు చైర్మన్ లను నియమిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యేగా గతంలో పనిచేసి ప్రజల మన్ననలను పొందిన మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడాన్ని హర్షిస్తూ హైదరాబాదులోని తన నివాసంలో పినపాక మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం పొదెం వీరయ్య ను కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ పార్టీ ఆదేశాలను శిరసావహిస్తూ ఏ స్థానంలో పోటీ చేయమనిఆదేశించినమరుక్షణమేగెలుపుకోసంఅంకితభావంతో పనిచేసి విజయాన్ని పొందిన మంచి వ్యక్తిగా, అభివృద్ధి లక్ష్యంగా తన ఎమ్మెల్యే పదవీకాలంలో ఎటువంటి అవినీతి ఆరోపణలకు అవకాశం ఇవ్వకుండా నిజాయితీతో కష్టపడి పని చేసిన మంచి వ్యక్తి అని అటువంటి నాయకుని గుర్తించి తగిన అవకాశం ఇవ్వడం భద్రాచలం, పినపాక ,ములుగు నియోజకవర్గ ప్రజలందరినీ ఆనందపరిచిందని అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా తమ బాధ్యతలను కర్తవ్యాలను చిత్తశుద్ధితో నెరవేర్చి ఆ పదవికి వన్నె తెచ్చే విధంగా వారి పనితనం ఉంటుందని ఆశిస్తూఈరోజువారినిమర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు.

స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసరాలు పంపిణీ

పినపాక, మార్చి 19,జనసముద్రం న్యూస్.

పినపాక మండలం, సింగిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ మద్దులగుడెం గ్రామ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హోప్ చారిటబుల్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ఇంచార్జ్ యోహాను ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని కోరారు .పేద విద్యార్థుల కోసం హోప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లుగా తెలియజేశారు. ఆదివాసి గ్రామాల్లో సైతం సేవలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యాయులు సుధీర్ , సత్యనారాయణ ,సంస్థ ఇంచార్జి మణికుమార్, యాసిన్,సుందరరావు పాల్గొన్నారు .

మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి :ఎంపీడీఓ రామకృష్ణ

పినపాక, మార్చి 19,
జనసముద్రం న్యూస్.

వేసవికాలంలో ఎండలు మండిపోతూ ఉండడంతో, నర్సరీలలోని మొక్కలను కాపాడుకోవడానికి గ్రీన్ నెట్ ను ఏర్పాటు చేయాలని కార్యదర్శిలకు ఎంపీడీవో రామకృష్ణ ఆదేశించారు. మంగళవారం మండలంలోని దుగినేపల్లి, చెగార్శల, జానంపేట లలో ఏర్పాటు చేసిన నర్సరీలని ఆయన పరిశీలించారు.ఉదయం, సాయంత్రం నీటిని అందించాలని, మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నర్సరీని కాపాడడంతోపాటు గ్రామంలోని తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టిని సాధించాలని కార్యదర్శిలను ఆదేశించారు. దుగినేపల్లి, చెగర్శల, జానంపేట లో ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. అక్కడ గల వంట షెడ్ లను , పరిసరాలు, తరగతి గది నిర్వహణ ను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఏపీవో వీరభద్ర స్వామి, స్థానిక సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

యాదాద్రి ఆంజనేయుడికి శాస్త్రోక్తంగా ఆకుపూజ

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.19,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట సన్నిధిలోక్షేత్రపాలకుడుఆంజనేయస్వామికి మంగళవారంఉదయంనాగవల్లిదళార్చనలు, స్వామికి శాస్త్రోక్తంగా కొనసాగాయి.

కొండపైన విష్ణు పుష్కరిణి వద్ద నున్న ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులు పంచసూక్తాలు,మన్యు సూక్త పఠనాలతో అభిషేకించిన అర్చకులు సింధూరం,వివిధ రకాల పూలతో అలంకరించారు.పాత గుట్ట ఆలయంలో ఆంజనేయస్వామిని పంచామృతాలతో అభిషేకించి ఆకుపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

2023- 24 వానాకాలం లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్మార్చి 19 ,మంగళవారంనాడు,సాయంత్రం. కలెక్టర్ కార్యాలయ మినీ సమావేశమందిరంలోఅదనపు కలెక్టర్ (రెవెన్యూ)ఎం.డేవిడ్,జిల్లాలోని రైస్ మిల్లర్ల ప్రెసిడెంట్, సెక్రెటరీ సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వానాకాలం లక్ష్యంపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 -24, వానాకాలం సీజన్లో 56,775 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతి అయిందని, ఫలితముగా సి.ఎం.ఆర్ రావలసిన బియ్యమును 38,0390 మెట్రిక్ టన్నుల లక్ష్యం వెంటనే పూర్తి చేయాలని మిల్లరను ఉద్దేశించి ఆదేశించారు.జిల్లాలో బాయిల్డ్ మరియు రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన ప్రతిరోజు లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, సివిల్ సప్లై డిఎం కృష్ణవేణి, డి.టి వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది,జర్నలిస్ట్ కర్నె చిరంజీవి అస్తమయం

జనసముద్రం న్యూస్ హుజరాబాద్:

జమ్మికుంటకుచెందినప్రముఖన్యాయవాది,రచ్చబండ పత్రిక వ్యవస్థాపక సంపాదకులు కర్నె చిరంజీవి గత శనివారం రోజున మృతి చెందిన విషయం ఆలస్యంగా తెలిసింది. జమ్మికుంటకు చెందిన మిత్రులు నోముల మహేందర్ రావు ఈ విషయాన్ని తెలిపి ధృవీకరించుకోవలసిందిగా చెప్పాడు.

నేనువెంటనే సీనియర్ న్యాయవాదులు పి.వి.రాఘవ రెడ్డి,కంకణాల భగవాన్ రెడ్డి లతో సంప్రదించగా చిరంజీవిఇకలేరన్నవిషయాన్నివారు ధృవకరించారు.

కర్నె చిరంజీవి నాతో 50 సంవత్సరాలకు పైగా స్నేహంలో ఉన్న వ్యక్తి. ఆయన స్వస్థలం జమ్మికుంట కు సమీపంలోని వావిలాల గ్రామం. 1969లో వావిలాల గ్రామ భూస్వామి అన్నారెడ్డి ఇంటి పై ఆ గ్రామ ప్రజలు దాడిచేశారు.ఈ సంఘటన నుండి తప్పించుకుపోయిన అన్నారెడ్డి,ఆ తర్వాత పోలీసుల సహకారంతో ప్రజలపై జరిపిన ప్రతీకార దాడుల్లోని అనేక బాధిత కుటుంబాల్లో చిరంజీవి కుటుంబం కూడా ఒకటి.ఆ రోజుల్లో వావిలాల గ్రామానికి చెందిన చాలా కుటుంబాలు ఇతర ప్రాంతాలకు పారిపోయాయి. ఆ కారణంగా కర్నె చిరంజీవి కుటుంబం కూడా వావిలాల నుండి తరలి వచ్చి జమ్మికుంటలో స్థిరపడింది.

చిరంజీవి జమ్మికుంట ఆదర్శ డిగ్రీ కళాశాల విద్యార్థి.కళాశాలతెలుగులెక్చరర్డా.ఎం.వి.తిరుపతయ్య ప్రభావంతో చిరంజీవి సాహిత్యం వైపు అడుగులు వేసారు. డిగ్రీ చదువుతున్నప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల విద్యార్థులకునిర్వహించిన కథా రచన పోటీలలో కర్నె చిరంజీవి రాసిన కథకు తృతీయ బహుమతి పొందిన విషయం నాకు తెలుసు.తెలుగు లెక్చరర్ డా.ఎం.వి.తిరుపతయ్య ద్వారానే ప్రముఖ కవి,రచయిత మడిపల్లి గ్రామానికి చెందిన తిరుపతి, పాటు కర్నె చిరంజీవి లు నరెడ్ల శ్రీనివాస్ కు,నాకు పరిచయమయ్యారు. కర్నె చిరంజీవి మాకు సూపర్ సీనియర్ అయినప్పటికీ సాహిత్యమే మా మధ్య స్నేహం ఏర్పడటానికి దోహదపడింది. ఆ తర్వాత ఆయన న్యాయవాద విద్యను అభ్యసించదానికి వెళ్లడంతో మా మధ్య అనేక సంవత్సరాల గ్యాప్ ఏర్పడింది.

ఆ తర్వాత కర్నె చిరంజీవి జమ్మికుంటలోనే నివాసముంటూ హుజురాబాద్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసాడు.

ఈనాడు దినపత్రిక హైదరాబాద్ ఎడిషన్ ప్రారంభమైన అనంతర కాలంలో 1978 లో తాలుకాల వారిగా ఆ పత్రిక ఇంటర్వ్యూ లను జరిపి విలేఖరులను నియమించుకుంది.

ఆ విధంగా కర్నె చిరంజీవి హుజురాబాద్ తాలుకాకు మొట్టమొదటి ఈనాడు విలేఖరిగా పనిచేశాడు. అప్పటికే నేను, నరెడ్ల శ్రీనివాస్ ఇద్దరం వివిధ పత్రికలకు వార్తలను అందించే వాళ్ళం దీనితో అప్పటికే కర్నె చిరంజీవితో మాకున్న సాహిత్య స్నేహ సంబంధాలు కాస్త జర్నలిస్ట్ సంబంధాలుగా మారిపోయాయి.

కర్నె చిరంజీవి తర్వాత జమ్మికుంట కు చెందిన నోముల మహేందర్ రావు 1980 నుండి 82 వరకు ఈనాడు విలేఖరిగా పనిచేశాడు.మహేందర్ రావు గ్రామనవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో కుష్టు నివారణ కేంద్రంలో నాన్ మెడికల్ అధికారిగా పనిచేశాడు.ఆ తర్వాత హుజురాబాద్ ఈనాడు మూడవ విలేఖరిగా హుజురాబాద్ పట్టణానికి చెందిన మురికి శివదయాల్ కొద్దిరోజులు పనిచేసిన తర్వాత మిత్రులు కేసరి యాదగిరి రావు ఈనాడు పత్రిక విలేఖరిగా సుదీర్ఘ కాలం పనిచేయడం జరిగింది.

కర్నె చిరంజీవి ఈనాడు నుండి వైదొలగిన తర్వాత జమ్మికుంట కేంద్రంగా "రచ్చబండ"పత్రికను తన సంపాదకీయంలోనే చాలా సంవత్సరాలు నడిపాడు.అందులో న్యూస్ ఎడిటర్ గా పనిచేసిన పార్థసారథి కూడా నాకు మంచి మిత్రుడే...

ఆ తర్వాత కర్నె చిరంజీవి తన మకాం హుజురాబాద్ కు మార్చాడు.ఇందిరామార్గంలో ప్రస్తుత పాపయ్యపల్లి రాజన్న కిరాణం దుకాణం కు ఎదురుగా ఇల్లు ను కొనుగోలు చేసి కుటుంబంతో ఉండేవాడు.రచయిత రావుల పుల్లాచారి,నేను ఆ ఇంటికి దగ్గరలోనే ఉండటం వల్ల మేం తరచుగా కలుసుకునిమాట్లాడుకునే వాళ్ళం.నేను అడపాదడపా గా కలిసేది,కానీ మిత్రులు పుల్లాచారి,చిరంజీవి ఇద్దరు ప్రతిరోజు కలుసుకునేవారు.

ఆ తర్వాత కర్నె చిరంజీవి తన కుటుంబాన్ని హైదారాబాద్ లోని కూకట్ పల్లి కి మార్చినట్టుగా మిత్రులు నోముల మహేందర్ రావు ద్వారా తెలిసింది.అయితే చిరంజీవి హైదరాబాద్ కు మకాం మార్చిన తర్వాత అటు జమ్మికుంట, ఇటు హుజురాబాద్ లో గాని ఉన్న తన మిత్రులతో అనివార్యమైతే తప్ప మాట్లాడేవారు కాదు.

అందువల్ల మా మధ్య కూడా చాలా సంవత్సరాలుగా గ్యాప్ ఏర్పడింది.నాలుగు రోజుల క్రితమే చిరంజీవి చనిపోయిన విషయం మిత్రులు నోముల మహేందర్ రావు ద్వారా తెలిసి బాధ కలిగింది.

కర్నె చిరంజీవి మరణంతో ఆయనతో ఉన్న సాహిత్యపరమైన,జర్నలిస్ట్ పరమైన స్నేహ సంబంధాలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది.కర్నె చిరంజీవికి సహచరి,కొడుకు,ఇద్దరు కూతుళ్లు వున్నారు. ఆయన సోదరుల్లో ఒకరైన కర్నె మోహన్‌దాస్ హుజురాబాద్ లోని టెలికమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ లో పనిచేసి పదవీవిరమణ చేశారు.మిత్రులు కర్నె చిరంజీవి మృతి పట్ల సంతాపాన్ని,ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలుపుతున్నాను.

న్నికల ప్రవర్తనా నియమావళి మరింత పటిష్టంగా అమలు చేయాలి

- ఫ్లైయింగ్ స్క్వాడ్, ఎంసిసి బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలి..

-సి విజల్ ద్వారా అందే పిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి....

-జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్.

జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మార్చి 19

ఏలూరు,ఎన్ని కల ప్రవర్తనా నియమావళిని నిష్పక్షపాతంగా మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ రిటర్నింగ్ అధికారులను,సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జెసి బి.లావణ్య వేణి తో కలిసి ఎన్నికల అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఎక్కడా ఉల్లంఘనలకు ఎక్కాడా తావులేకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించి అందిన పిర్యాదులపై తక్షణం విచారణ చేసి తీసుకున్న చర్యలపైనివేదిక సమర్పించాలన్నారు. సి విజలెన్స్ ద్వారా అందిన పిర్యాదులను పరిశీలించి వాటిని చదివి అందుకు సంబంధించి తీసుకున్న చర్యలను నివేదించాలన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై అందిన పిర్యాదులను నియోజకవర్గ స్థాయిలోనే పరిష్కరింపపడాలని అప్పుడే ప్రజల్లో అధికారులపైమరింతవిశ్వాసం పెరుగుతుందన్నారు.

వివిధ ప్రచార మాధ్యమాల్లో వచ్చే ప్రతికూల వార్తలపై స్పందిస్తూ 24 గంటల్లో వాటిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సంబందిత అధికారులకు స్పష్టంచేశారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదలైన సందర్బంగా ఏలూరు జిల్లాలో పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన 8 చెక్ పోస్టుల్లో 3 షిఫ్టుల ద్వారా సిబ్బంది పర్యవేక్షిస్తారని అన్నారు. దీనికి సంబంధించిన సిసి కెమేరాలను చెక్ పోస్టులలో అమర్చి టెలికాష్ట్ ద్వారా కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఎంసిసి పర్యవేక్షణకోసం నియమించిన ఎంసిసి ఆయా బృందాలు రెగ్యులర్ గా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి రోజువారీ రిపోర్టును కలెక్టరేట్ కు సమర్పించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయ భవనాలు, ప్రభుత్వ అండర్ టేకింగ్ భవనాలు, ప్రైవేటు భవనాలపై ఎటువంటి రాజకీయ పార్టీల హోర్డింగ్స్ , పోస్టర్స్ ఏర్పాటు చేయకూడదని ఉంటే వెంటనే తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు.

జిల్లాలోని ఆయానియోజకవర్గాలకు సంబంధించి రూపొందించిన ఎలక్షన్ మేనేజ్ మెంట్ ప్లాన్ మరోమారు పరిశీలించుకొని ఇంకా ఏమైనా జతపరచివలసివుంటేచేసివాటినిసమర్పించాలన్నారు. ఎన్నికలవిధులకు కేటాయించిన పోలింగ్ అధికారుల శిక్షణా తరగతులు నిర్వహణపై సమావేశంలో కలెక్టర్ చర్చించారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, ఐటిడిఏ పివో ఎం. సూర్యతేజ, ట్రైనీ కలెక్టర్ టి. శ్రీపూజ, డిఆర్ఓ డి. పుష్పమణి,ఆయా నియోజక వర్గాలరిటర్నింగ్అధికారులుఎన్.ఎస్.కె.ఖాజావలీ, యం.ముక్కంటి,కె.అద్దయ్య,వై.భవానిశంకరీ,కె.భాస్కర్, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, జిల్లా పంచాయతీ అధికారి టి.శ్రీనివాస్ విశ్వనాథ్,నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.వెంకట కృష్ణ, కలెక్టరేట్ ఏవో కె.కాశీ విశ్వేశ్వరరావు హాజరయ్యా

పోలీస్ చెకోస్ట్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

జన సముద్రం బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి
దాసరి శ్రీనివాస్ మార్చ్ 19,

మంచిర్యాల జిల్లాలోని పలు పోలీస్ చెక్ పోస్ట్ లను లోక్సభ ఎన్నికలు-2024లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్పరిధిలోని3శాసనసభనియోజకవర్గాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం రోజున జిల్లాలోని బెల్లంపల్లి, కాసిపేట, బెల్లంపల్లి 2వ పట్టణ పోలీస్టేషన్ పరిధిలోని చెకోపోస్టులతో పాటు,తాండూర్ మండలం రేపల్లెవాడలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్పోస్టును బెల్లంపల్లి, తాండూర్ తహశిల్దార్, ఇమ్రాన్అఖాన్, డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. లోక్సభ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను ప్రలోభపెట్టే అంశాలైన నగదు, మద్యం, కానుకల రవాణాను అరికట్టేందుకు చెక్పోస్టుల ఏర్పాట్లుతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్, వీడియో సర్వేయలెన్స్ బృందాల సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. సరైన ఆధారాలు లేకుండా 50 వేల రూపాయలకంటేఅధికంగానగదు తరలించినట్లయితే సీజ్ చేయడం జరుగుతుందని, సరైన ఆధారాలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా గ్రీవెన్స్ సెల్లో సంప్రదించినట్లయితే 24 గంటల్లో సంబంధిత నగదును విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.

సరైన ఆధారాలు లేకుండా 10 లక్షల రూపాయలకు మించి నగదు తరలించినట్లయితే ఆదాయ పన్ను శాఖ అధికారులు సీజ్ చేయడం జరుగుతుందని, తనిఖీల సమయంలో ప్రతి అంశాన్ని వీడియో రికార్డింగ్ చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు జిల్లాలో ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లయితే ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నం.1950, సి-విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని,ఫిర్యాదులు అందిన 100 నిమిషాల లోపు పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, చెకోపోస్టుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ అవగాహన సదస్సు

జనసముద్రం న్యూస్ మార్చి 19: డిండి ప్రతినిధి:

నల్లగొండ జిల్లా డిండి మండల పరిధిలోని తవకలాపూర్ గ్రామ అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడా కార్యక్రమంమంగళవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఐసిడిఎస్,సిడిపిఓఅనురాధ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సులు ఈనెల 23వ తారీకు వరకు నిర్వహించబడతాయనితెలియజేశారు.

గర్భిణీలు,బాలింతలు,పోషక విలువలను ఆహారంలో అలవాట్లుగా చేసుకోవాలని, అంగన్వాడి కేంద్రంలో తల్లులు గర్భిణీలు,బాలింతలు పాలు,గుడ్లు,బాలామృతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చిన్నారులకు అందించేపౌష్టికఆహారం పొందాలని,గర్భిణీని,బాలింతలో చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల బిడ్డ పౌష్టికంగా వృద్ధిచెందుతారని తెలిపారు.

గర్భం దాల్చిన మహిళ ప్రసవం వరకు,గోల్డెన్ డేస్ గా పరిగణించి,ఆకుకూరలు,పాలు, గుడ్లు,చిరుధాన్యాలు తప్పక తీసుకోవాలని,ఈ సమావేశంలో అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ ఎండీ ఖాతీజా బేగం,సెక్టార్ సూపర్వైజర్ రమణ,అంగన్వాడీ టీచర్లు విమల ,రమా, జయమ్మ, శాంతి,సుజాత,ఆయాలు చంద్రమ్మ,సైదమ్మ మరియు కందుకూరు సెక్టార్ అంగన్వాడి టీచర్లు బాలింతలు,గర్భిణీలు, తల్లులు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ళ

జనసముద్రంన్యూస్, మార్చి 19,

పల్నాడుజిల్లా,మాచర్లనియోజకవర్గం, దుర్గి,ముటుకూరు. మండలంలోని ముటుకూరు గ్రామంలో వెలసిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ళ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో మహా అన్నదానం ఏర్పాట్లు సాయంత్రం వరకు మాత్రమే చేశారు. దీంతో రాత్రి పూట వచ్చిన భక్తులకు చేదు అనుభవం ఎదురైంది. దీంతో వారు అసంతృప్తి వ్యక్తంచేశారు. పోలీసు వారు బందోబస్తు నిర్వహించారు.

వైయస్సార్ సిపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి తరలిరండి

చిట్వేలి జనసముద్రం మార్చి 19

అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్ వద్ద 20 వ తేదీన ఉదయం 9 గంటలకు వైఎస్ఆర్సిపి నూతన కార్యాలయంప్రారంభోత్సవానికిమండలంలోనినాయకులు సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తరలి రావాలని మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి తెలిపారు చిట్వేలి మండలంలో ప్రతి కార్యకర్త సైనికుడి లాగా పని చేస్తాడని జరిగిన అన్ని సాధారణ పంచాయతీ ఎంపీటీసీ ఎలక్షన్స్ లో కూడా తిరుగులేని ఆదిత్యాన్ని కనపరచడం జరిగిందని కార్యకర్తలలో ఐక్యత పట్టుదల ఎక్కువ అని ప్రతి కార్యకర్త తన సొంత భవనం లాగా దీన్ని ఉపయోగించుకుని అందరం ఐక్యతగా పని చేద్దామని ఆయన కోరారు చిట్వేలి మండలంలోని ప్రతి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్త మరియు జగన్మోహన్ రెడ్డి అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమానికి కోడూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే కోరముట్ల శ్రీనివాసులు పాటు రాష్ట్రస్థాయి డైరెక్టర్లుజిల్లా స్థాయి డైరెక్టర్లు కోడూరు నియోజవర్గంలోని ఇతర మండల కన్వీనర్లు పాల్గొంటారని తెలిపారు

ముంపు మండలాల ప్రజలకు న్యాయం జరగాలి అంటే మన్యంలో ఎర్రజెండా ఎగరాలి: సిపిఎం

జనసముద్రం న్యూస్ కూనవరం :

అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం బజ్జరాయి గూడెం గ్రామం లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య మాట్లాడుతూ, ముంపు మండలాల ప్రజలు పోలవరం ప్రాజెక్టు వల్ల కొన్నాళ్లుగా వరదల్లో ఇబ్బంది పడుతున్న వారి సమస్యలను సరైన పరిష్కారం మార్గం ఏ ఒక్క ప్రభుత్వం కూడా చేయలేదని అని అన్నారు.

ఆయన అన్నారు. పోలవరం ముంపు 41 కాంట్రవర్ లో ఉన్న వజ్రయ్య గూడెం గ్రామానికి ఇంతవరకు ఆర్ అండ్ భూమికి భూమి కానీ ఇవ్వలేదు పునరావాస కాలనీలు ఇవ్వడం గానీ జరగలేదు అని అన్నారు. కాంటోర్ లో ఉన్నటువంటి గ్రామాలకు ఇలా ఉంటే మిగతా గ్రామాలు పరిస్థితి ఏంటి అని అన్నారు. ఇప్పటికీ అసెంబ్లీలో ముంపు సమస్యలను నోరు మెదపని నాయకులు అవసరమా అని ప్రశ్నించారు.గోదావరి వరదలు వచ్చినప్పుడు ప్రజలు ఇబ్బంది పడుతుంటే కనీసం వారి బాధలు పట్టించుకోని ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ఇప్పుడు యాత్రలు చేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు ఎప్పటికైనా సిపిఎం పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో సిపిఎం పార్టీని గెలిపిస్తే సమస్యలపై పోరాడి ఒక గొంతు అసెంబ్లీలో ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు నాగులపల్లి వెంకటేశ్వరరావు మోసం రామకృష్ణ హరీష్, నాగులపల్లి హరి తదితరులు పాల్గొనడం జరిగింది

ఎమ్మెల్సీ ,ఎన్ ఎస్ యు ఐరాష్ట్ర అధ్యక్షుడుకలిసిన బిఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్

జనసముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి 19

దేవరకొండ నియోజకవర్గం డిండి గ్రామానికి చెందిన వ్యక్తి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్, అధ్యక్షులు బల్మూర్ వెంకట్ ని హైదరాబాద్ లోఅతని నివాసం లో కార్యదర్శి పున్న దినేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది . అనంతరం రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ లో ఎన్ఎస్ యు ఐ చేపట్టవలసిన కార్యక్రమాల గురించి చర్చించారు.